


22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక




గురువారం 23-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 107 రూ॥ 6.00


# వాన కాలంలో ఎండా కాలం..
# సాగు కొచ్చిన కష్టకాలం!







## పోసిన నారుకు , వేసిన నాట్లకు దినదిన గండం





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

### బీ.ఆర్.ఎస్ సోళ్లకు చెప్పొస్తలేదు...కాంగ్రెసోళ్లకు వినొస్తలేదు!?

- కనికరించని కాలం.. నెత్తిమీద కూర్చున్న ఎల్‌నినో భూతం!
- రైతును తరుముతున్న ప్రకృతి వైపరీత్యం.
- రైతుకొచ్చిన కష్టం...దిగమింగుకోలేని దుఃఖం.
- పాలకులు చెప్పే మాటలు నీళ్ల మూటలు!
- రైతు ప్రయోజనాలకు ఎగనామం..రైతుకు సాగు సంకటం.
- నీళ్ళే లేవని ఒక సారి వాదం..మేడిగడ్డ కూలితే అని ఇప్పుడు వితండ వాదం.
- మేడిగడ్డ సాగు రైతు జీవితానికే ఇబ్బంది కరం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి








### మేడిగడ్డ సాకుతో కిందికి పారుతున్న జలం...ఆంధ్ర ప్రయోజనాలకు మాత్రం ఉపయోగ కరం.


- వున్న అవకాశాలను వాడుకోక పోతే మంచి నీళ్లు కూడా దొరకని దైన్యం.
- కరువు ఇప్పటికే కట కట పళ్ళు కొరుకుతోంది.
- కాటు సిద్ధం కండి అని బెదిరిస్తోంది.
- ఆరు నెల నుంచి హెచ్చరిస్తున్న జాగ్రత్త పడకపోవడం మీ ఖర్మ అని హేళన చేస్తోంది.
- పాలకులకు చెబితే కస్సుబస్సు మంటున్నారు.
- కళ్ళకు గంతలు కట్టుకొని వీళ్ళు చెబుతుంద్రు.. చెవులు మూసుకొని వాళ్ళింటున్రు!?
- తెలంగాణ రైతు గోస గోస పడుతుండు.
- తిండికి తిప్పలొచ్చే రా దేవుడా అని మొత్తుకుంటుండు.

### నీళ్ళియ్యమని వేడుకుంటాండు! కనికరం చూపమని కాళ్ళ వెళ్ళా పడుతుండు.



హైదరాబాద్, నేటిధాత్రి

ఇది ఎండా కాలమా? లేక వానా కాలమా? కాలాల లెక్క ప్రకారం ఎండా కాలం ఎప్పుడో అయిపోయింది. వానా కాలం వచ్చింది. కాని ఇది అర్థం కాని కాలమైపోయింది. నిండుగా వానలు కురవాల్సిన కాలంలో ఎండలు మండుతున్నాయి. చుక్క వాన జాడా లేక ఎండలు దంచి కొడుతున్నాయి. ఒక వేళ ఆకాశం మేఘావృతమైనా సరే చినుకు పడేది లేదు. కాసేపైనా చల్లని వాతావరణం కనిపించడం లేదు. ఎల్‌నినో ఎఫెక్ట్ అంటే వానల మీద వుంటుందని అందరూ అనుకుంటున్నారు. కాని వానలు లేకపోయినా ఎండలు కాస్తున్నాయి. ఎండాకాలాన్ని తలపిస్తున్నాయి. ఎల్‌నినో అంటే ఏమిటో అర్థం కాని రైతు ప్రతి ఏటా సాగు చేసినట్లే ఈసారి కూడా సాగుకు సిద్దమయ్యారు. జూన్‌లో ఎండలు కురినిసినా అప్పుడో, ఇప్పుడో కురిసిన చిన్న పాటి వానకే ఏరువాక మొదలు పెట్టుకున్నాడు. బోర్లో నీళ్లు చూసుకొని పొలం దున్నుకున్నాడు. విత్తన వడ్లు కొనుక్కున్నాడు. నారు పోసుకున్నారు. అవి నాట్లు కూడ వేసుకున్నాడు. నారుకు ఓ దఫా యూరియా కూడా వేసుకున్నాడు. ఇది కొంత మంది రైతులు పరిస్తితి. మరి కొంత మంది రైతులు ఒకరిని చూసి ఒకరు సాగు మొదలు పెట్టారు. కాని కాస్త ఆలస్యంగా సాగు మొదలు పెట్టిన రైతులు కూడా అన్నీ సమకూర్చుకున్నాడు. నారు కూడా వేసుకున్నారు. యూరియా కూడా చల్లేసుకున్నాడు. ఇక నాట్లేయాలనుకుంటుంటే గుండె బుబేల్ మనే వర్తాలు వింటున్నాడు. బోర్లలో నీరు తగ్గుతుండడం చూస్తున్నాడు. ఈ సాగు కొనెళ్లుతుందా? అని మధనపడు తున్నాడు. మరి కొంత మంది రైతులు పోసిన నారుకు, వేసిన నాట్లకు దిన దిన గండంగా గపుతున్నాడు. నారు దశలోనే ఎండిపోతే ఇక దిక్కులేని కష్టం ఎదుర్కొంటున్నాడు. నెత్తిమీద ఎల్‌నినో బూతం కూర్చుకుంటుందని సామాన్య రైతుకు తెలియదు. ప్రభుత్వం హెచ్చరించినా సరే తన సాగుకు రైతు మానుకోలేరు. రైతుకు కరువు కాలం కొత్త కాదు. కాని ఇంత కరవు వస్తుందని ఊహించలేదు. గతంలోనూ అనేక సంవత్సరాలు రైతులు కరువు చూశారు. కాని ఎంతో కొంత వానలు చూశారు. అంతెందుకు 2015-16లో కూడా కరువు బాగానే వచ్చింది. కాని అప్పటి పాలకుడు కేసిఆర్ ముందే అప్రమత్తమయ్యారు. అప్పటికి అదికారంలోకి వచ్చిన ఏడాది మాత్రమే అవుతుంది. అయినా రైతు కష్టం తెలిసిన నాయకుడు, పాలకుడు కేసీఆర్. వెంటనే దేవాదుల నుంచి నీళ్లను చెరువులకు మళ్లించారు. ఉత్తర తెలంగాణకు కరువు జాడ లేకుండా తరిమేశారు. కరువు జాడ కనిపిస్తుందని నిపుణులు చెప్పిన వెంటనే ఎండాకాలంలోనే గోదావరి నీళ్లను చెరువులకు మళ్లించారు. అలా గోదావరి నీళ్లను చెరువులకు మళ్లించడం అనేది తెలంగాణలోనే మొదటిసారి. ఎండాకాలంలో వాగులు, వంకల్లో నీళ్లు పారడం కూడా తెలంగాణ చరిత్రలోనే అదే ప్రథమం. అలా ఎండా కాలం నీళ్లు ఎలా వచ్చాయో? వానలు లేకున్నా నీళ్లు కేసిఆర్ ఎలా ఇచ్చారో అని అందరూ ఆశ్చర్యపోయారు. వానలు లేక చెరువుల అప్పటికే కొన్ని దశాబ్దాలుగా నెర్రెలు వాసిపోయాయి. అలాంటి చెరువులు కొన్ని వేలు నింపడం అంటే సామాన్యమైన మాట కాదు. కరువును తరిమేసి రైతులను ఆదుకోడం అంటే ఆషామాషీ కాదు. కాని ఇప్పుడు అన్నీ వున్నాయి. అటు కాళేశ్వరం వుంది. దాని కింద మూడు బ్యారేజీలున్నాయి. వాటి నుంచి నీళ్లు ఎత్తిపోసేందుకు 21 రిజర్వాయర్లున్నాయి. కొన్ని వేల చెరువులున్నాయి. వాటన్నింటికీ సరిపోయేంత నీరు గోదారిలోపారుతోంది. కాని రైతుకు చుక్క నీరు కనిపించడం లేదు. కాలువలు పారుతున్నది లేదు. చెరువులు నిండింది లేదు. రిజర్వాయర్లలోకి నీరు వచ్చింది లేదు. కరువు రక్కసి తరుముతున్నా పాలకుల్లో స్పందన లేదు. నీళ్లిద్దామన్న నిర్ణయం ఇంకా తీసుకున్నది లేదు. మేడిగడ్డ వద్ద నీళ్లున్నా, కన్నెపల్లి పంప్‌హౌజ్‌లు ఆన్ చేయడానికి సిద్ధంగా లేరు. ప్రకృతి వైపరిత్యాలు రైతులను ఆగం చేయడం ఇది కొత్త కాదు. కాని తెలంగాణ రైతును ఏ ప్రకృతి వైపరిత్యం కూడా కన్నెత్తి చూడకుండా చేయడం కోసమే కాళేశ్వరం కట్టింది. అది ఎవరి ఇంటి సొమ్ముతో కట్టింది కాదు. తెలంగాణ ప్రజల సొమ్ముతో కట్టింది. కష్టకాలంలో రైతులకు నీళ్లిచ్చేందుకే కాళేశ్వరం వుంది. అయినా ఎందుకు పంపులు ఆన్ చేయడం లేదు? రైతులకు నీళ్లెందుకు ఇవ్వడం లేదు? అనేది రైతుల ప్రశ్న. పాలకులు నిజం చెబుతున్నారా? ప్రతిపక్ష బిఆర్ఎస్ నిజంచెబుతుందా? అనేది ఇప్పుడిప్పుడే ప్రజలు తెలుసుకుంటున్నారు. ఈసమయంలో రాజకీయాలు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. ఓ రోజు గోదావరిలో నీళ్లెక్కడివి అని పాలకులు ప్రశ్నిస్తున్నారు. నీళ్లున్నా, ఇవ్వలేని స్థితి అని మరో రోజు చెబుతున్నారు. నీళ్లే లేవంటే చేసేదేమీ వుండదు. కాని నీళ్లున్నాయి. గోదావరిలో నీళ్లు పారుతున్నాయి. ఇది కూడా పాలకులు ఒప్పుకున్న మాటే. అయినా నీళ్లివ్వడం లేదు. నీళ్లు నిలువ చేస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుందని ప్రభుత్వం చెబుతోంది. మూడు బ్యారేజీల్లో నీళ్లు నింపితే ఆ మూడు కూలిపోయి, కొట్టుకుపోతే భద్రాచలం మునిగిపోతుందంటున్నారు. దానితోపాటు మరో 41 గ్రామలు నీట మునగాల్సి వస్తుందంటున్నారు. అది నిజం కాదని బిఆర్ఎస్ అంటోంది. నిపుణులు కూడా కాదని తేల్చుతున్నారు. అయినా ప్రభుత్వం తన మంకు పట్టును వీడడం లేదు. 2024లో రోజూ సుమారు లక్షాఇరవై ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు మేడిగడ్డ నుంచి కిందికి వెళ్లిపోయాయని ప్రతిపక్ష బిఆర్ఎస్ చెబుతోంది. అంటే రోజుకు కనీసం 13 టిఎంసిల నీరు మేడిగడ్డ నుంచి వెళ్లిపోయినా ఒక్క ఇంచు కూడా కదల్లేదని, కుంగలేదని, పగ్రెలు పెద్దవి కాలేదని బిఆర్ఎస్ వాదిస్తోంది. అయినా ఇప్పుడు వస్తున్న వరదలో రెండు మూడు టిఎంపిల నీళ్లు ఆపితే వచ్చేప్రమాదమేమీ వుండదని నెత్తినోరు మొత్తుకొని చెబుతోంది. ఒక వేళ మేడిగడ్డ గేట్లు మూసి వేయకపోయినా, కన్నెపల్లి పంపు హౌజ్ నుంచి బాహుబలి మోటార్లు ఆన్ చేస్తే చాలని కూడా సూచిస్తోంది. అయినా ప్రభుత్వం ససేమిరా అంటోంది. రైతు ప్రయోజనాల కోసం ఆలోచించాల్సిన ప్రభుత్వం డ్యామ్ సేఫ్టీల మీద మాట్లాడుతోంది. ఎన్‌డిఎస్‌ఏ చెప్పిన హెచ్చరికలను గుర్తు చేస్తోంది. కరువు ఇప్పటికే కాటేస్తోంది. భూ గర్భ జలాలు మోటార్లకు అందకుండా పోతున్నాయి. ఆరు నెలలనుంచి నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం అప్రమత్తమైంది లేదు. నీళ్లను ఒడిసిపట్టింది లేదు. రిజర్వాయర్లు నింపింది లేదు. గత రెండేళ్లుగా కాళేశ్వరం చుక్క నీరు వాడకుండానే తెలంగాణలో రికార్డు స్థాయి పంటలు పండాయన్న సంగతిని గుర్తు చేస్తోంది. బిఆర్ఎస్ వాదన డొల్ల అంటోంది. అసలు బిఆర్ఎస్ వాళ్లకు విడమర్చి చెప్పరావడం లేదా? లేక ప్రభుత్వంలో వున్న కాంగ్రెస్ పాలకులకు వినిపిస్తలేదా? అని తెలంగాణ రైతులు ఆందోళన చెందుతున్నారు. బిఆర్ఎస్ నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని చెబుతున్నారా? లేక కాంగ్రెస్ నాయకులు చెవులు మూసుకొని వింటున్నారా? అని తెలంగాణ రైతులు దిగులు పడుతున్నారు. నీళ్లు లేకపోతే ఎలా? రాకపోతే ఎలా? సాగు సాగెదెలా? వేసిన నారు ఎండిపోతే ఎలా? నాట్లేసిన పొలాల సంగతి ఎలా? అని రైతులు నెత్తికి చేతులు పెట్టుకుంటున్నారు. కనీసం ఆకాశమైనా కరుణిస్తుందా? ఎదురుచూస్తున్నారు. ఎల్‌నినో వల్ల చుక్క నీరు ఆకాశం నుంచి జారి పడడం లేదు. ఎక్కడో ఫసిఫిక్ సముద్రంలో నీళ్లు వేడెక్కడమేమిటి? ఆ వేడి నీళ్లు మేఘాలను దాటనీయకపోవడమేమిటి? దేశంలో వ్యవసాయం కుదేలవ్వడమేమిటి? తెలంగానలో వందల సంవత్సరాల కరువు మళ్లీ రావడమేమిటి? ఇదంతా రాజకీయమా? రైతుల మీద ప్రేమ లేని పాలకుల నిర్లక్ష్యమా? రైతుల కన్నా, బ్యారేజీలు ముఖ్యమా? పనికి రావనుకున్నప్పుడు బ్యారేజీలును కాపాడడం అవసరమా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతులు నీళ్లయ్యమని వేడుకుంటున్నారు. కనికరం చూపమని కోరుతున్నారు. ప్రతి నాయకుడి కాళ్లావేళ్లా పడుతున్నారు. అయినా సరే పాలకులు ససేమిరా? అంటున్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తూనేవుంది. కన్నెపల్లి వెళ్లి మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరిస్తోంది. అయినా ప్రభుత్వం దిగిరానంటోంది. ఎల్‌నినో తనపని తాను చేసుకుంటూ పోతోంది. కరువును మోసుకొచ్చి, తెలంగాణ రైతును గోసపెడుతోంది.






# నేటిధాత్రి®
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 23-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 107 రూ|| 6.00


# పేదల ఇంటి కలకు బలమైన భరోసా

# రేవంత్, పొంగులేటి సంక్షేమ పాలన




- దళిత గిరిజనులకు అదనంగా లక్ష సాయం
- ఇళ్ల స్థలం లేనివారికి స్థలం కేటాయింపు
- లబ్ధిదారులకు 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం
- నిరుపేదలకు నెలవారీ వాయిదాలు కట్టడం కొంచెం కష్టమే
- వీరికి స్థిరాదాయం వుండదు
- ప్రభుత్వ మద్దతు లేకపోతే బ్యాంకు రుణాలు ఇవ్వవు
- గృహనిర్మాణంలో వెనుకబడ్డ తెలంగాణ
- కేసీఆర్ చేసిన తప్పిదమే కారణం
- తప్పిదాన్ని సరిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యం

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల పథకం' ద్వారా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని అల్పాదాయ వర్గాల (ఎల్ఐజీ ) పేదలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నగర పరిధిలో మొత్తం లక్ష ఇళ్లనిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, పైలట్ ఫేజ్‌లో భాగంగా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 7,680సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. లబ్ధిదారులపై పెద్దగా ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఈ మెగా హౌసింగ్ ప్రాజెక్టును డిజైన్ చేసింది. లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా స్థలాన్ని కేటాయిస్తుంది. భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల భారీ ఆర్థిక సబ్సిడీనినేరుగా అందిస్తుంది. ఉచిత స్థలం, సబ్సిడీ పోను మిగిలిన లబ్ధిదారుని వాటా సుమారు రూ. 6 లక్షలుగా ఉంటుంది. ప్రతి కేటగిరీ ఇళ్ల కేటాయింపుల్లో మహిళల పేరిట 30 శాతం ఫ్లాట్లను రిజర్వ్ చేశారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాల్లో సొంతంగా ఖాళీ స్థలం ఉన్న అర్హులైన పేదలకుఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని 100% సబ్సిడీ (ఉచితంగా) రూపంలో అందిస్తోంది. దీనిని ఎలాంటి ఈఎంఐల రూపంలో వెనక్కి కట్టాల్సిన అవసరం లేదు.దళిత, గిరిజన సామాజిక వర్గాలకు చెందిన లబ్ధిదారులకు అదనంగా మరో లక్ష రూపాయలు కలిపి మొత్తం రూ. 6 లక్షల సహాయం అందుతుంది. సొంతంగా ఇళ్ల స్థలం లేని నిరుపేద కు టుంబాలకు ప్రభుత్వం ఉచితంగా ఇళ్ల స్థలాన్ని (దాదాపు 250 చదరపు గజాలు) కేటాయించడంతో పాటు నిర్మాణానికి రూ. 5 లక్షల నగదును కూడా ఇస్తోంది. సొంతంగా ఇల్లు నిర్మించుకునే ఇందిరమ్మ లబ్ధిదారుల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల వరకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తోంది. సిమెంట్, స్టీల్ వంటి ఇతర సామాగ్రిని కూ డా సబ్సిడీ ధరలకే అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. తక్కువ స్థలం (400 చదరపు అడుగుల లోపు) ఉన్న లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీ+1 (రెండు అంతస్తులు) నిర్మించుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక జీవో (జీఓ ఎంఎస్ నెం.69) ద్వారా అనుమతి ఇచ్చింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గని అమరులైన వారి కుటుం బాలకు, ఉద్యమకారులకు ఈ పథకంలో ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ 250 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తున్నారు.

### విమర్శలు

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుడి వాటాగా రూ. 6 లక్షలు నిర్ణయించడంపై వస్తున్న విమర్శలు మరియు సూచనలపై సమాజంలో భిన్నమైన అభిప్రాయాలు (రెండు వైపుల వాదనలు) ఉన్నాయి. నిష్పాక్షిక కోణంలో పరిశీలిస్తే, ఇరుపక్షాల వాదనల్లోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. రోజువారీ కూలీలు, అల్పాదాయ వర్గాల (ఎల్ ఐజీ) ప్రజలకు ఒకేసారి రూ. 6 లక్షలు చెల్లించ డం లేదా అంత మొత్తాన్ని అప్పుగా తెచ్చుకోవడం చాలా కష్టమైన విషయం. పేద ప్రజలకు స్థిరమైన ఆదాయ ధఅవీకరణ పత్రాలు ఉండవు. దీనివల్ల బ్యాంకులు వారికి రూ. 6 లక్షల హోమ్ లోన్ ఇవ్వడానికి సులభంగా ముందుకు రాకపోవచ్చు. గతంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ (2బీహెచ్‌కే) ఇళ్ల పథకంలో లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం ఉచితంగా ఇళ్లనుఅందించింది. దానితో పోల్చినప్పుడు ఈ పథకం పేదలకు భారంగా మారిందనే విమర్శ ఉంది. సంక్షేమ రాజ్యంలో పేదలకు పూర్తి ఉచితంగా గఅహవసతి కల్పించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని విమర్శకులు సూచిస్తున్నారు.

### అనుకూల వాదన

లబ్ధిదారుడు కూడా కొంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టినప్పుడు, ఆ ఇళ్ల నాణ్యతను వారు స్వయంగా పర్యవేక్షిస్తారని మరియు భవిష్యత్తులో ఆస్తిపై మరింత బాధ్యతగా ఉంటారని ఒక వాదన ఉంది. ఒకేసారి లక్షలాది ఇళ్లను పూర్తి ఉచితంగా నిర్మించడం వల్ల ప్రభుత్వ ఖజానాపై విపరీతమైన బడ్జెట్ భారం పడుతుంది. సబ్సిడీ (రూ. 5 లక్షలు) మరియు ఉచిత స్థలం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం ఇప్పటికే సగం భారాన్ని భరిస్తోంది. లబ్ధిదారుల వాటా సులభతరం చేయడానికి ప్ర భుత్వం బ్యాంకులతో మాట్లాడి తక్కువ వడ్డీకే దీర్ఘకాలిక రుణాలు ఇప్పించే ఏర్పాట్లు చేస్తోంది. దీనివల్ల నెలవారీ ఈఎంఐ రూపంలో పేదలు సులభంగా చెల్లించే అవకాశం ఉ ంటుంది.

### రుణం తేలిగ్గా దొరుకుతుందా?

ప్రస్తుత ఆర్థిక గణాంకాలు మరియు బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం, ఒక సగటు పేదవాడు (రోజువారీ కూలీలు లేదా అస్థిర ఆదాయం ఉన్నవారు) నేరుగా బ్యాంకుకు వెళ్లి రూ. 6 లక్షల హోమ్ లోన్ పొందడం చాలా కష్టం మరియు సాధారణ పరిస్థితుల్లో అసాధ్యం. కానీ, ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రభుత్వ పర్యవేక్షణలో జరిగే ప్రాజెక్ట్ కాబట్టి, ప్రభుత్వం 'ప్రత్యేక బ్యాంక్ లింకేజీ' వ్యవస్థను ఏర్పాటు చేస్తే తప్ప పేదలకు లోన్ రావడం సాధ్యం కాదు. బ్యాంకులు హోమ్ లోన్ ఇచ్చేటప్పుడు ఐటీ రిటర్న్స్ , శాలరీ స్లిప్స్ , లేదా ఖచ్చితమైన బ్యాంక్ స్టేట్‌మెంట్లను అడుగు తాయి. రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు, వీధి వ్యాపారుల ఆదాయం అంతా నగదు రూపంలోఉ ంటుంది. కాబట్టి వారు తమ ఆదాయాన్ని బ్యాంకులకు నిరూపించుకోలేరు. అల్పాదాయ వర్గాల ప్రజలలో చాలా మందికి గతంలో ఎలాంటి బ్యాంక్ లోన్ హిస్టరీ ఉండదు. సిబిల్ స్కోర్ లేని వారికి రుణాలు ఇవ్వడానికి వాణిజ్య బ్యాంకులు సుముఖత చూపవు. సాధారణంగా హోమ్ లోన్ఇచ్చేటప్పుడు ఆస్తి పత్రాలను బ్యాంకులు తనఖా పెట్టుకుంటాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుడికి ఇచ్చేది ప్రభుత్వ స్థలం మరియు ఫ్లాట్. ఆ ఇళ్లను వేరే వాళ్లకు అమ్ముకోవడానికి ని బంధనల ప్రకారం వీలుండదు. కాబట్టి బ్యాంకులు దానిని సెక్యూరిటీగా భావించవు. రూ. 6 లక్షల రుణాన్ని 15 సంవత్సరాల కాలపరిమితికి 8.5% నుంచి 9% వడ్డీతో తీసుకుంటే, నెలవారీఈఎంఐ సుమారు రూ. 6,000 వరకు వస్తుంది. నెలకు రూ. 10,000 - 15,000 సంపాదించే పేద కుటుంబం, ఇంటి అద్దె, రేషన్, పిల్లల చదువుల ఖర్చులు పోను ప్రతి నెల రూ. 6,000ఈఎంఐ కట్టడం చాలా పెద్ద భారం.

### ప్రభుత్వ జోక్యంతో సాధ్యం

సగటు పేదవాడు వ్యక్తిగతంగా లోన్ తీసుకోలేకపోయినా, ప్రభుత్వం జోక్యం చేసుకుంటే క్రింది విధానాల ద్వారా లోన్ సాధ్యమవుతుంది. ప్రభుత్వం లబ్ధిదారుని వాటా రూ. 6 లక్షలను ఒకేసారి కాకుండా, నిర్మాణ దశలను బట్టి 4 విడతలలో (మొదట రూ. 1 లక్ష, తర్వాత రెండు సార్లు రూ. 2 లక్షల చొప్పున, మిగిలిన మొత్తం చివరన) చెల్లించే వెసులుబాటు కల్పించింది. దీనివల్ల కొంత ఊరట లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం లేదా హౌసింగ్ బోర్డు బ్యాంకుల సంస్థలతో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుని, లబ్ధిదారుల రుణాలకు ప్రభుత్వం పూచీకత్తుగా నిలవాలి. సాధారణ బ్యాంకులు లోన్ ఇవ్వకపోయినా, అల్పాదాయ వర్గాలకు రుణాలు ఇచ్చే ప్రత్యేక ప్రభుత్వ/ప్రైవేట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల ద్వారా లోన్ ఇప్పించడం. మహిళా సంఘాల ద్వారా తక్కువ వడ్డీకి అంతర్గత రుణాలు ఇప్పించేలా ప్లాన్ చేయడం.

### గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ...

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ (2బీహెచ్ కే) ఇళ్ల పథకం ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోవడానికి మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంఆ తప్పులను సరిదిద్దుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కొన్ని చర్యలను తీసుకుంటోంది. కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని 100% ప్రభుత్వ సబ్సిడీతో (పేదలు రూపాయి కూడా కట్టనవసరంలేకుండా) డిజైన్ చేసింది. అయితే, ప్రభుత్వం నుంచి బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంవల్ల కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. దీనితో కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే నిలిపివేశారు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యానికి (లక్షలాది ఇళ్లు) మరియు క్షేత్రస్థాయిలో పూర్తయిన ఇళ్లకు చాలా వ్యత్యాసం ఉంది. అనేక చోట్ల ఇళ్ల నిర్మాణాలు నాలుగైదేళ్లుగా నత్తనడకన సాగి సగం ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయాయి. హైదరాబాద్ వంటి నగరాలలో నగర శివార్లలో (ఉదాహరణకు కొల్లూరు, రాంపల్లి వంటి ప్రాంతాలలో) మెగా హౌసింగ్ కాలనీలను నిర్మించారు. దీనివల్ల నగరంలో రోజువారీ కూలీ పనులు చేసుకునే పేదలు, తమ ఉపాధి స్థలాలకు రాకపోకలుసాగించడం కష్టంగా మారి, అలా కేటాయించిన దాదాపు 12,000 ఇళ్లు ఖాళీగా ఉండిపోయా యి. లబ్ధిదారుల ఎంపికలో తీవ్రమైన రాజకీయ జోక్యం జరిగిందని, నిజమైన అర్హులకు కాకుండా అనుకూల వర్గాలకే ఇళ్లు దక్కాయనే అసంతఅప్తి ప్రజల్లో వ్యక్తమైంది.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత పథకంలోని లోపాలను అధిగమించడానికి 'ఇందిరమ్మ ఇళ్లు' పథకంలో వ్యూహాత్మక మార్పులు చేసింది.గత ప్రభుత్వ హయాంలో సగం నిర్మించి ఆగిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వఅథా కానివ్వకుండా, వాటిని పూర్తి చేయడానికి కూడా ప్రస్తుత ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆమోదించింది. తద్వారా పాత ప్రాజెక్టులను వేగంగా లబ్ధిదారులకు అందిస్తోంది. పేదలు సుదూర ప్రాంతాలకు వెళ్లలేకపోతున్నారనే సమస్యను గుర్తించి, ప్రస్తుత గఅహ సముదాయాలకు 5 కిలోమీటర్ల పరిధిలోనే నివసిస్తున్న స్థానిక పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేవలం ప్రభుత్వమే అపార్ట్‌మెంట్లు కట్టడం కాకుండా, సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు వారి స్థలంలోనే ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షల నేరుగా ఆర్థిక సహాయం అందిస్తోంది. దీనివల్ల పేదలు తమకు నచ్చిన ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోవచ్చు. రాజకీయ జోక్యానికి తావులేకుండా అర్హులైన పేదలను గుర్తించడానికి డిజిటల్ అప్లికేషన్లు, ఫీల్డ్ సర్వేలు, మరియు డిమాండ్ ఎక్కువగా ఉంటే 'లక్కీ డ్రా/లాటరీ' పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తోంది. నిధులు మధ్యలో ఆగిపోకుండా ఉండేందుకు, లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా (డీబీటీ) ఇళ్ల నిర్మాణ ప్రగతిని బట్టి (పునాది, గోడలు, స్లాబ్ దశల్లో) విడతల వారీగా బదిలీ చేస్తూ పర్యవేక్షిస్తోంది.

### నిధుల కొరత, నిర్మాణంలో జాప్యం

వాస్తవ గణాంకాలు మరియు తాజా రాజకీయ, పరిపాలనా పరిణామాలను పరిశీలిస్తే... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిధుల కొరత, కేంద్ర నిధుల విడుదల ఆలస్యం మరియు నిర్మాణాల్లో తీవ్ర జాప్యం వంటి సమస్యలను క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటోంది. ఇటీవల వెల్లడైన సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) గణాంకాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగం ఆశించిన స్థాయిలో లేదు. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన సుమారు 3.24 లక్షల ఇళ్లలో, ఇప్పటివరకు కేవలం 8,716 ఇళ్లు మాత్రమే పూర్తిగా పూర్తయ్యాయి. అంటే పథకం ప్రారంభమై చాలా కాలం గడుస్తున్నా పూర్తి అయిన ఇళ్ల శాతం కేవలం 2.7% మాత్రమే ఉంది. దాదాపు 2.62 లక్షల ఇళ్లు ఇంకా వివిధ నిర్మాణ దశల్లో (పునాది, గోడలు, స్లాబ్) వేర్వేరు కారణాల వల్ల నిలిచిపోయాయి. ఆర్‌టీఐ నివేదిక ప్రకారం ప్రభుత్వం ఈ పథకానికి దాదాపు రూ. 6,980 కోట్లు మంజూరు చేసినప్పటికీ, వాస్తవంగా క్షేత్రస్థాయిలో పనుల కోసం విడుదలైన బడ్జెట్ చాలా తక్కువగా ఉంది. దీనివల్ల లబ్ధిదారులకు విడతల వారీ డబ్బులు అందడంలో ఆలస్యమవుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన కింద ఇవ్వాల్సిన తన వాటాను (ఇంటికి రూ. 1.13 లక్షల నుండి రూ. 1.50 లక్షల వరకు) నిబంధనల నెరవేరలేదనే కారణంతో తాత్కాలికంగా నిలిపివేసింది. కేం ద్రం నుంచి ఆశించిన నిధులు రాకపోవడం వల్ల లబ్ధిదారులకు ఇవ్వాల్సిన చివరి బిల్లుల చెల్లింపులు కొంతకాలం నిలిచిపోయాయని మంత్రి స్వయంగా అంగీకరించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న ఫిర్యాదుల ప్రకారం, స్లాబ్ దశ ముగిశాక అందాల్సిన రూ. 2 లక్షల ఇన్‌స్టాల్‌మెంట్‌లో ప్రభుత్వం వివిధ కారణాల రీత్యా కొన్ని చోట్ల రూ. 60,000 వరకు కోత విధిస్తోందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉచిత ఇసుక ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం మార్కెట్‌లో ఇసుక ట్రాక్టర్ ధర రూ. 8,000 దాటడం వల్ల పేదలకు నిర్మాణ వ్యయం తడిసి మోపెడవుతోంది.

### విపక్షాల విమర్శలు

ఇటీవలే (జులై 2026 లో) ప్రారంభించిన హైదరాబాద్ 'క్యూర్' ప్రాజెక్టులో ప్రభుత్వం రూ. 6 లక్షల లబ్ధిదారుని వాటాను ప్రకటించడంతో ప్రతిపక్షాలు (బీఆర్ ఎస్, బీజేపీ) తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో "ఉచిత ఇళ్లు" అని చెప్పి, ఇప్పుడు పేదలపై రూ. 6 లక్షల భా రం వేయడం మరియు దరఖాస్తులకే రూ. 10,000 ఈఎండీ వసూలు చేయడం ప్రజా ద్రోహ మని ఆరోపిస్తున్నాయి. సంక్షేమ పథకాలను ప్రకటించడం సులువైనప్పటికీ, తెలంగాణ వంటి రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు భారం మరియు పరిమిత బడ్జెట్ వనరుల కారణంగా... గత ప్రభుత్వాల తరహాలోనే ప్రస్తుత ప్రభుత్వం కూడా హౌసింగ్ ప్రాజెక్టులలో "నిధుల కొరత - ని ర్మాణ ఆలస్యం" అనే చక్రబంధంలో చిక్కుకుందని స్పష్టమవుతోంది.

### వెనకబడిన తెలంగాణ


జాతీయ స్థాయి బ్యాంకింగ్ మరియు కేంద్ర గఅహ నిర్మాణ శాఖ (పీఎంఏవై) గణాంకాల ప్రకా రం... పేదల ఇళ్ల నిర్మాణంలో తెలంగాణ ఇతర అగ్రగామి రాష్ట్రాల కంటే వెనుకబడి ఉంది.గతపదేళ్లలో దేశవ్యాప్తంగా కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) నిధులను వినియోగించుకోవడంలో మరియు సొంతంగా ఇళ్లను పూర్తి చేయడంలో తెలంగాణ వెనుకబడగా, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాలు చాలా ముందున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు 21.37 లక్షల ఇళ్లు మంజూరు కాగా, 14-15 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయింది. ఆవిధంగా దేశంలోనే అత్యధిక ఇళ్లను మంజూరు చేయించుకుని, నిర్మాణా ల్లో అగ్రస్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 21.60లక్షల ఇళ్లు మంజూరు కాగా 17.25లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయింది. దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించిన పెద్ద రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ గుర్తింపు పొందింది. ఇక ఒడిశా పీఎంఏవై-యూ 2.0 కింద ఇళ్ల పూర్తి రేటులో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. తెలంగాణ విషయానికి వస్తే 3.89లక్షల ఇళ్లు మంజూ రు కాగా పూర్తయిన ఇళ్లు 2.29 లక్షలు. మంజూరైన ఇళ్లలో దేశం మొత్తంలో కేవలం 1% వాటా మాత్రమే పొంది వెనుకబడింది.

### రాష్ట్రం వెనుకబాటుకు కారణాలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పీఎం ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి నిరాకరించి, సొంతంగా 'డబుల్ బెడ్‌రూమ్' పథకాన్ని తెచ్చింది. దీనివల్ల కేంద్రం నుంచి రావాల్సిన వేల కోట్ల రూపాయల ఉచిత నిధులను తెలంగాణ నష్టపోయింది. పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటివి కేంద్ర నిధులకు తమ రాష్ట్ర వాటాను కలిపి వేగంగా ఇళ్లను పూర్తి చేశాయి. కానీ తెలంగాణలో పూర్తి సబ్సిడీ భారం రాష్ట్రంపైనే పడటంతో బడ్జెట్ సరిపోక ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగాయి. ప్రస్తుత ప్రభుత్వం కేంద్రంతో ఉన్న వివాదాలను పక్కనబెట్టి పీఎంఏవై నిధులను ఇందిరమ్మ ఇళ్ల పథకంతో అనుసంధానం చేసింది. దీనివల్ల కేంద్రం నుంచి పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి రూ. 1.50 లక్షల వరకు అదనపు నిధులు వ స్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 1 లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కాగా, రాబోయే సె ప్టెంబర్ నాటికి మరో లక్ష ఇళ్లను పూర్తి చేయాలని గఅహ నిర్మాణ శాఖ గట్టి లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ మహానగర పరిధిలోని పేదల కోసం ప్రత్యేకంగా లక్ష ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణాన్ని క్యూర్ ప్రాజెక్ట్ కింద ప్రారంభించింది. గత పదేళ్ల ట్రాక్ రికార్డు ప్రకారం తెలంగాణ ఇళ్ల నిర్మాణంలో చాలా వెనుకబడి ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, ప్రస్తుత కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి ని ధుల వ్యూహం విజయవంతమైతే రాబోయే రోజుల్లో తెలంగాణ కూడా ఇతర రాష్ట్రాల సరసన చేరే అవకాశం ఉంది.



నేటిధాత్రి
నిర్భయంగా నిజాలను నిలువరించడం
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక



గురువారం 23-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 107 రూ॥ 6.00





## భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి రండి

- ప్రధాని మోదీని ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- సుమారు 30 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చ
- పలువురు కేంద్ర మంత్రులతోనూ బాబు వరుస భేటీలు
- గోదావరి-కావేరీ అనుసంధానంపై పాటిల్‌తో చర్చలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

12లో



## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

- ఒక్క దాంట్లో కూడా దోషులను తేల్చలేదు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాల్సిందే
- వీడియో సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

12లో




ఓట్లపై కుట్రల నుంచి నీట్ లీకేజీ వరకు కేంద్రంపై రేవంత్ సమరశంఖం

# భగ్గుమన్న కాంగ్రెస్...!




- కొడంగల్‌లో బీజేపీ-బీఆర్ఎస్ కుమ్మక్కుపై తీవ్ర ఆరోపణలు
- రాహుల్, ప్రియాంక అరెస్టుకు నిరసనగా భారీ ర్యాలీ
- ధర్మేంద్ర ప్రధాన్ బర్తరఫ్ వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం

వికారాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ఓట్లను తొలగించే కుట్రలు, నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ, కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులను నిరసిస్తూ కొడంగల్‌లో కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బుధవారం నిర్వహించిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం, అనంతరం జరిగిన భారీ నిరసన ర్యాలీ రాజకీయంగా వేడెక్కించింది. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేసిన సీఎం, కేంద్ర ప్రభుత్వంపై ఘాటు ఆరోపణలు చేశారు.

కొడంగల్ ప్రజల ఆశీర్వాదంతోనే రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చిందని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి, తనను రాజకీయంగా దెబ్బతీయడానికి కొడంగల్ నుంచే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. "పేర్లు వేరైనా బీజేపీ--బీఆర్ఎస్ లక్ష్యం ఒక్కటే. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లను తొలగించి దొంగదెబ్బ తీయాలని చూస్తున్నారు" అని మండిపడ్డారు.

కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2,51,255 ఓటర్లు ఉండగా, 1,96,626 మంది మాత్రమే సర్‌లో నమోదు చేసుకున్నారని, ఇంకా 54,635 మంది నమోదు కావాల్సి ఉందని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి నమోదు పూర్తి చేయాలని



పిలుపునిచ్చారు. "ఓటు లేకుంటే గుర్తింపు ఉండదు" అంటూ ఆగస్టు 3లోగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసనగా కొడంగల్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న సీఎం, నీట్ ప్రశ్నపత్రాల లీకేజీపై కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రశ్నపత్రాల లీకేజీపై పార్లమెంట్‌లో చర్చకు అవకాశం ఇవ్వకుండా కేంద్రం అడ్డుకుందని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై పోలీసులు పాశవికంగా వ్యవహరించడం దుర్మార్గమని ఖండించారు. విద్యార్థులపై లాఠీచార్జీలు, నిరసనల అణచివేత ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు.

"ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదు. యువత, విద్యార్థుల పక్షాన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

కొడంగల్‌లో రేవంత్ రెడ్డి నివాసం నుంచి అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓటర్ల హక్కుల పరిరక్షణతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని సీఎం పునరుద్ఘాటించారు.

# ప్రజల మధ్యకే ప్రభుత్వం!

ప్రతి వారం గాంధీభవన్‌లో ప్రజలతో మంత్రుల ముఖాముఖి



- బీఆర్ఎస్ పాలనలో ప్రజల గోడు వినేవారే లేరు
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి
- నీట్ లీకేజీపై ప్రధాని మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కూడా లేకుండా పోయిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార--పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి వారం ఒక మంత్రి గాంధీభవన్‌లో ప్రజలతో నేరుగా ముఖాముఖి నిర్వహిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంత్రి వినతిపత్రాలు స్వీకరించి, పరిష్కారం సాధ్యమైన సమస్యలపై అక్కడికక్కడే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈసారి అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులే వచ్చాయని చెప్పారు.

### 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలు, మొత్తం 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లోనే గృహాలు నిర్మించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, పైలట్ ప్రాజెక్టుగా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.

### మళ్లీ దరఖాస్తు తప్పనిసరి

క్యూర్ పరిధిలో గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ మీ సేవ, వాట్సాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. భూములకు సంబంధించిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### నీట్ లీకేజీపై కేంద్రంపై మండిపాటు

నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంపై నిరసన తెలిపిన విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులపై ఢిల్లీలో లాఠీచార్జి చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించాలని, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# రాహుల్ అరెస్టుకు నిరసనలు

- హనుమకొండలో ఆందోళనలో పాల్గొన్న భట్టి, కొండా సురేఖ
- కేంద్రం తీరుపై మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి




హనుమకొండ, నేటిధాత్రి:
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు.

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ హనుమకొండ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి కొండా సురేఖతో కలిసి భట్టి విక్రమార్క నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, ప్రతిపక్ష నేతలను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయడం దుర్మార్గమని, రాహుల్ గాంధీ పోరాటాన్ని అరెస్టులతో ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని పేర్కొన్నారు.

# అర్హులైన ఓటు.. ఒక్కటీ మిస్ కాకూడదు




- ఎస్ఐఆర్‌పై బీఆర్ఎస్‌కు కేటీఆర్ ఆదేశాలు
- డూప్లికేట్, అనర్హ ఓటర్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి
- ఆగస్టు 3 వరకు ఎస్ఐఆర్‌లో పూర్తిస్థాయి కార్యాచరణ
- ఆగస్టు 10 తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలపై ప్రత్యేక సమీక్ష
- బూత్ స్థాయి వరకు పార్టీ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ పర్యవేక్షణ కమిటీతో బుధవారం నందినగర్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించిన ఆయన, రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు.

లక్షలాది మంది ఓటర్ల పూర్తి వివరాలు అందుబాటులో లేకపోవడంతో వారికి నోటీసులు జారీ చేసే విభాగంలో చేర్చినట్లు కమిటీ వివరించగా, నోటీసులు అందిన వెంటనే అర్హులైన ఓటర్లకు పార్టీ నాయకులు అవసరమైన సహాయం అందించాలని కేటీఆర్ సూచించారు. అదే సమయంలో డూప్లికేట్, అనర్హ ఓటర్లు జాబితాలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఆగస్టు 3 వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో నిమగ్నం కావాలని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కేటీఆర్ పేర్కొన్నారు. జాబితాలో పేర్లు లేని అర్హుల నమోదు, డూప్లికేట్ ఓటర్ల తొలగింపుపై క్షుణ్ణంగా పనిచేయాలని సూచించారు.

ఎస్ఐఆర్‌ను యజ్ఞంలా భావించి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చిన కేటీఆర్, జిల్లా, నియోజకవర్గ, బూత్ స్థాయిలో కార్యక్రమాల పురోగతిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. ఎన్నికల నాటికి ప్రతి అర్హ ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హులు లేదా డూప్లికేట్ ఓటర్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



## మూడో రోజూ పార్లమెంట్‌లో గందరగోళం

- విపక్షాల నిరసనలతో హోరెత్తిన సభ
- నల్ల చొక్కాలతో పార్లమెంట్ ముందు విపక్షాల నిరసన

న్యూఢిల్లీ, నేటిధాత్రి: :
వరుసగా మూడో రోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యులు వాయిదా

12లో



## ప్రధాని ఇంటిముందు ధర్నాకు కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్

- ఖర్గే నివాసానికి వెళ్లి... గుట్టుచప్పుడు కాకుండా ధర్నా
- పోలీసులను అయోమయంలోకి నెట్టిన కాంగ్రెస్ తీరు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముందు మంగళవారం కాంగ్రెస్ నేతలు చేపట్టిన మెరుపు ధర్నా పక్కా ప్రణాళికతో జరిగినట్లు తెలుస్తోంది. నీట్ ప్రశ్నపత్రం


12లో

# తెలంగాణకు కేంద్రం శుభవార్త

## 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలుకు ఆమోదం

హైదరాబాద్, నేటిధాతి:
తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్రంలో రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా వడ్ల కొనుగోలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న కొనుగోలు లక్ష్యానికి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో రైతులకు పెద్ద ఊరట లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సవరించిన వరి కొనుగోలు అంచనాను బియ్యం రూపంలో 43 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణలో రైతులు పండించిన ధాన్యానికి మరింత మార్కెట్ భరోసా లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వాహనాల స్థాన నిర్ధారణ వ్యవస్థ (వీఎల్‌టీఎస్) అమలుపై కూడా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని అన్ని అర్హత గల వాహనాల్లో వీఎల్‌టీఎస్ వ్యవస్థను పూర్తిగా అమలు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా వాహనాల కదలికలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించే అవకాశం ఉండటంతో భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయి.

ఈ అంశాలపై పార్లమెంట్‌లో కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వడ్ల కొనుగోలు అంచనాను పెంచినందుకు



కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రబీ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధరతో కొనుగోలు జరిగేలా కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వ్యవసాయ రంగానికి ఊతమివ్వనుంది. అదనపు కొనుగోళ్లతో రైతులకు ఆర్థిక భరోసా పెరగడంతో పాటు రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత సాఫీగా సాగేందుకు అవకాశం ఏర్పడింది.

# బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి

- రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ముందస్తు అరెస్ట్
- కరీంనగర్‌లో బండి సంజయ్ కార్యాలయంపై ముట్టడికి యత్నం

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్, బీజేపీ ఆందోళనల నేపథ్యంలో హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ నాయకులు కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలతో రాజకీయ వర్గాల్లో చర్చ నెలకొంది. పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు.

FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News
23-07-2026
నేటిధాత్రి

# విదేశీ నిధుల నియంత్రణకు రక్షణ కవచం: ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు 2026

భారతదేశ సార్వభౌమాధికారం, శాంతిభద్రతలు, ఆర్థిక పురోగతిని కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ వికాసానికి అడ్డంకులు సృష్టించడం, ఉగ్రవాద కార్యకలాపాలకు సహకరించడం, బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని అక్రమ మత మార్పిడులకు పాల్పడటం వంటి తీవ్రమైన అంశాల్లో విదేశీ నిధులు దుర్వినియోగం అవుతున్నట్లు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. ఈ నేపథ్యంలో విదేశీ నిధుల ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడానికి, పారదర్శకతను పెంచడానికి ఎఫ్‌సిఆర్ఎ (ఖీజ=ూ) సవరణ బిల్లు 2026ను రూపొందించడం జరిగింది.




### నిధుల ప్రవాహం, పారదర్శకత ఆవశ్యకత

గత కొన్నేళ్లుగా దేశంలోకి భారీ ఎత్తున విదేశీ నిధులు ప్రవహించాయి. 2019 నుండి 2022 మధ్యకాలంలో సుమారు 13,500 కంటే ఎక్కువ స్వచ్ఛంద సంస్థలు దాదాపు 55,741 కోట్ల రూపాయలను విదేశీ విరాళాల రూపంలో పొందాయి. భారతదేశంలోకి వచ్చే ప్రతి పైసా చట్టబద్ధంగా ఉంటూ, దేశ ప్రయోజనాలకు భంగం కలిగించకుండా ఉండాలనే ప్రతిపాదనతో ఈ సవరణ బిల్లును ముందుకు తెచ్చారు. చట్టాన్ని అతిక్రమించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిధుల జవాబుదారీతనాన్ని పెంపొందించడం ఈ సవరణ ముఖ్య ఉద్దేశం.

### చట్టపరమైన మార్పులు, జవాబుదారీతనం

ఇప్పటివరకు ఉన్న చట్టాల్లోని కొన్ని సడలింపులను ఆసరాగా చేసుకుని కొన్ని సంస్థలు నిధులను దుర్వినియోగం చేశాయి. నమోదు రద్దయినా లేదా గడువు ముగిసినా ఆస్తులను ఇతర మార్గాలకు మళ్లించేవారు. ఈ కొత్త బిల్లు ప్రకారం ఒక సంస్థ ఎఫ్‌సిఆర్ఎ నమోదు రద్దయినా, స్వచ్ఛందంగా వదులుకున్నా లేదా గడువు ముగిసినా, ఆ నిధులతో సమకూర్చుకున్న ఆస్తులను ఒక ప్రత్యేక అధికార సంస్థ తన స్వాధీనంలోకి తీసుకుంటుంది. గడువు ముగిసిన నమోదులను రద్దయిన వాటితో సమానంగా పరిగణిస్తూ నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేశారు. అంతేకాకుండా సంస్థల ముఖ్య బాధ్యులు విదేశీ నిధుల వాడకంలో వ్యక్తిగతంగా జవాబుదారీగా ఉండేలా నిబంధనలు రూపొందించారు.

### ఆధ్యాత్మిక స్వేచ్ఛ, మత మార్పిడుల నియంత్రణ

ఈ బిల్లు ద్వారా విదేశీ నిధులను అక్రమ మత మార్పిడులకు వాడకుండా పూర్తి నిషేధం విధించారు. అదే సమయంలో మతపరమైన విద్య, ఆధ్యాత్మిక ప్రసంగాలు, దైవ ప్రార్థనలు, సంప్రదాయ విశ్వాసాల పరిరక్షణ వంటి కార్యక్రమాలకు నిధుల వినియోగానికి ఎటువంటి ఆటంకం లేకుండా అనుమతులు కొనసాగుతాయి. చట్టం కింద సమకూర్చుకున్న ప్రార్థనా మందిరాల మతపరమైన స్వభావాన్ని కాపాడాలని స్పష్టంగా పేర్కొన్నారు.

### మేధోపరమైన నెట్‌వర్క్‌లు, బెదిరింపులు

విదేశీ నిధులతో నడిచే కొన్ని స్వచ్ఛంద సంస్థల వెనుక కమ్యూనిస్ట్, తీవ్రవాద, కొన్ని మతపరమైన ప్రచార సంస్థల నెట్‌వర్క్‌లు పనిచేస్తున్నాయని నిఘా వర్గాల అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సంస్థల అంతిమ లక్ష్యాలు వేర్వేరుగా కనిపించినప్పటికీ, అన్నీ కలిసి దేశ అభివృద్ధిని అడ్డుకోవడం, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడం, ప్రభుత్వ వ్యవస్థల స్థిరత్వాన్ని బలహీనపరచడం వంటి పనులకు పాల్పడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ ముసుగులో కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్ ప్రాజెక్టులను వ్యతిరేకించడం, గిరిజన, బలహీన వర్గాల జనాభా నిష్పత్తిని మార్చేలా అక్రమ మార్పిడులను ప్రోత్సహించడం వంటి చర్యలు దేశ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

### గతంలో వెలుగుచూసిన నిధుల దుర్వినియోగ కేసులు

*ఈ చట్ట సవరణల ఆవశ్యకతను తెలియజేసేలా గతంలో అనేక కేసులు నమోదయ్యాయి:*

**గ్రీన్ పీస్ ఇండియా:** ఆర్థిక ప్రయోజనాలకు భంగం కలిగించేలా ప్రచారాలు చేయడం, నిధుల మళ్లింపు ఉల్లంఘనల కారణంగా ఈ సంస్థ నమోదును రద్దు చేశారు.

**అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా:** విదేశీ నిధుల పరిమితులను దాటవేయడానికి కార్పొరేట్ రంగాన్ని వాడుకుని బ్రిటన్ నుంచి 36 కోట్ల రూపాయలను ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు, కన్సల్టెన్సీ ఫీజుల రూపంలో మళ్లించడంతో కేంద్ర దర్యాప్తు సంస్థ (ఐదీ×) కేసులు నమోదు చేసింది.

**లాయర్స్ కలెక్టివ్:** విదేశీ నిధులను దుర్వినియోగం చేసిందన్న ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు చేపట్టింది.

**పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా** (PFI): 2022లో నిషేధానికి గురైన ఈ సంస్థ విదేశాల నుంచి 620 మిలియన్ల రూపాయలకు పైగా అక్రమంగా మళ్లించింది. మసీదులు, మదరసాలు, బాలికల విద్య కోసం సేకరించిన నిధులను తీవ్రవాద శిక్షణకు, ఆయుధాల కొనుగోలుకు వాడినట్లు తేలింది.

**రాజీవ్ గాంధీ ఫౌండేషన్:** విదేశీ నిధుల నియమావళి, జాతీయ భద్రతా ఆందోళనల దృష్ట్యా దీని నమోదును నిలిపివేశారు.

### జాతీయ భద్రత, ముగింపు

దేశీయంగా పనిచేసే ఏ ప్రజాస్వామ్య సమాజానికైనా పారదర్శకత చాలా ముఖ్యం. ప్రతి సార్వభౌమ దేశానికి తన జాతీయ భద్రత, సామాజిక సమగ్రత, ఆర్థిక ప్రగతిని కాపాడుకోవడానికి విదేశీ ప్రభావాలను నియంత్రించే పూర్తి హక్కు ఉంటుంది. ఈ ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు 2026 భారతదేశ ప్రయోజనాలను పరిరక్షించడంలో ఒక బలమైన రక్షణ కవచంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# దాశరథికి కేసీఆర్ శ్రద్ధాంజలి

## అస్తిత్వ స్ఫూర్తిని కొనసాగిద్దామని పిలుపు

హైదరాబాద్, నేటిదాత్రి:

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తన కలాన్ని, గళాన్ని వినిపించిన కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్యులు అందించిన తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ స్ఫూర్తిని కొనసాగిద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు.

దాశరథి జయంతి సందర్భంగా కేసీఆర్ ఘన నివాళులు అర్పిస్తూ వారి కృషిని స్మరించుకున్నారు. జైలు గోడల మధ్య బంధీగా ఉన్నప్పటికీ "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అంటూ గర్జించిన తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ సమరయోధుడు దాశరథి అని కొనియాడారు.

దాశరథి కృష్ణమాచార్యుల త్యాగాలను, తెలంగాణ అస్తిత్వం కోసం వారు చేసిన సాహితీ పోరాటాన్ని గుర్తించి, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ, వారి పేరుతో సాహితీ పురస్కారాన్ని నెలకొల్పిందని తెలిపారు.

ప్రస్తుతం తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడిందని పేర్కొంటూ, తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వ పరిరక్షణ కోసం రాజులనే ఎదిరించిన కలం వీరుడు దాశరథి కృష్ణమాచార్యులు అందించిన స్ఫూర్తి నేటి తెలంగాణ సమాజానికి అత్యంత అవసరమని కేసీఆర్ స్పష్టం చేశారు.



# కేటీఆర్ జన్మదినాన 'నిరుద్యోగ భరోసా'

# ఉచిత కోచింగ్ యాప్ ఆవిష్కరణ

- నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది
- కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదని విమర్శ
- యువత ఉచిత శిక్షణ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపు

హన్మకొండ, నేటిధాత్రి:

హన్మకొండ నగరంలోని న్యూ రాయల్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో, విన్నర్స్ ఆన్‌లైన్ ఇన్స్టిట్యూట్ సహకారంతో 'కేటీఆర్ నిరుద్యోగ భరోసా' ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ యాప్ను ఆవిష్కరించారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, బీఆర్ఎస్ నాయకులు, యువజన ప్రతినిధులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ, కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ అందించే 'కేటీఆర్ నిరుద్యోగ భరోసా' యాప్ ప్రారంభించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఉద్యోగాల కోసం వేలాది మంది యువత ఎదురుచూస్తున్నారని, వారికి నాణ్యమైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత కూడా ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మొబైల్ ఫోన్ ద్వారానే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల కోచింగ్ తీసుకోలేకపోతున్న నిరుద్యోగులకు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలు నెరవేర్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని కాంగ్రెస్ కావాలనే విస్మరిస్తోందని అన్నారు. అప్పట్లో ఉద్యోగ నియామకాలతో వేలాది కుటుంబాల్లో ఆనందం నింపామని, ప్రస్తుతం మాత్రం నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

కేటీఆర్ నాయకత్వంలో యువత సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తోందని, ఇటీవల నిర్వహించిన యువ సంగ్రామ సభ రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన పొందిందని అన్నారు. నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆ సభ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి అవసరమైన ప్రతి వేదికను కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఉద్యోగాల సాధనలో శిక్షణ అత్యంత కీలకమని, అందుకే ఈ ఉచిత కోచింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతి నిరుద్యోగ యువకుడు, యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉచితంగా అందిస్తున్న శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపయోగపడే ఈ యాప్ ద్వారా వేలాది మందికి శిక్షణ అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీ ఆందోళనలు



- లోక్ భవన్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం
- గాంధీభవన్ ముట్టడికి బీజేపీ నేతల దూకుడు
- ఇరువర్గాల పరస్పర దాడులతో ఉద్రిక్తత
- రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన పోలీసులు
- నగరంలో పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతల అరెస్ట్

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్, బీజేపీ ఆందోళనలతో బుధవారం హైదరాబాద్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లోక్ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా, మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ఎదుట కాంగ్రెస్ చేపట్టిన నిరసనను ఖండిస్తూ బీజేపీ నాయకులు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో ఇరువర్గాలు ముట్టడికి బయలుదేరడంతో పాటు పరస్పర దాడులకు తెగించారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది.

రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న నిరసనలతో నాంపల్లి బీజేపీ కార్యాలయం దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ నేతలు యత్నించారు. కాంగ్రెస్ నేతలు రాకుండా బీజేపీ నేతలు కర్రలతో అడ్డుకున్నారు. మరోపక్క... రాజ్‌భవన్ ముట్టడికి యత్నించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఖైరతాబాద్‌లో కూడా కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. నెక్లెస్ రోడ్డులోని ఐమాక్స్ సమీపంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లోక్ భవన్ ముట్టడికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఘటనా స్థలంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్దకు చేరుకున్న బీజేపీ నాయకులను అక్కడే అడ్డుకున్నారు. అలాగే లోక్ భవన్ వైపు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఖైరతాబాద్ సర్కిల్ వద్ద నిలువరించారు. ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కర్రలతో దాడులు జరిగాయని, కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసు వాహనాలపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం.

పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ముందస్తు చర్యల్లో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

తొలుత కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ర్యాలీ లోక్ భవన్‌కు చేరుకున్న వెంటనే మంత్రులు, కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ క్రమంలో కరీంనగర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంటిని ముట్టడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లగా, వారిని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా అడ్డుకున్నారు. చేతుల్లో కర్రలతో బండి సంజయ్ ఇంటికి బీజేపీ నేతలు కాపలాగా నిలవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

బీజేపీ నేతలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడులకు తెగబడ్డారు. ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో కరీంనగర్ వీధులు రణరంగాన్ని తలపించాయి. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఉద్రిక్తతలను అదుపు చేసేందుకు లాఠీలకు పనిచెప్పారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను చెదరగొట్టి పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

ఇదిలా ఉండగా, కాంగ్రెస్ దాడికి నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు యత్నించాయి. అయితే వారిని కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడంతో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రెండు ప్రధాన పార్టీల సవాల్–ప్రతిసవాల్‌తో కరీంనగర్‌లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

# ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు!

డెస్క్, నేటిధాత్రి:

తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉన్నా వారిపైనే విమర్శలు వస్తాయి. పాలన పకడ్బందీగా సాగి, ముందస్తు జాగ్రత్తలు సమర్థంగా తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది? దుర్మార్గులు ప్రశ్నాపత్రాలను అమ్ముకునేంత ధైర్యం ఎందుకు చేస్తారు? ఈ ఘటనల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింది. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. ఈ పరిస్థితిని ప్రభుత్వ వైఫల్యంగానే చూడాల్సి ఉంటుంది. అన్ని రాష్ట్రాలు తమతమ ప్రవేశ పరీక్షలను సమర్థంగా నిర్వహిస్తున్న సమయంలో కేంద్రం నీట్ విధానాన్ని తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరీక్ష నిర్వహణలో ఎందుకు విఫలమైంది? ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది? పేపర్లు లీక్ చేసిన వారిని, వాటిని విక్రయించిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుత పరిస్థితికి వస్తే, పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. కాక్రోచ్ జనతా పార్టీ కూడా అదే డిమాండ్‌ను ముందుకు తెచ్చి ఢిల్లీలో ఆందోళనకు పిలుపునిచ్చింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. ప్రధానమంత్రి కూడా ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, అన్ని పక్షాల నేతలతో సమావేశమై నీట్ అంశంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. అలాంటప్పుడు ఈ అంశంపై ఎందుకు ఆలస్యంగా స్పందించారన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

మరోవైపు, విద్యార్థుల ఆందోళనల్లో కాంగ్రెస్ కూడా చురుకుగా పాల్గొంది. రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనలకు రాజకీయ రంగు పులిమారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల సమస్యను పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తాల్సిన ప్రతిపక్షం వీధి పోరాటాన్ని ఎంచుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో అధికార పార్టీ వాదన కూడా పూర్తిగా బలంగా కనిపించడం లేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యం ఇచ్చిందన్నారు.

ప్రధాని నివాసం ఎదుట జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, భారత రాజకీయ చరిత్రలో ఇది చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు.


అయితే ఇక్కడ ప్రధాన ప్రశ్న ఒకటే. ప్రభుత్వం నిజంగానే చర్చకు సిద్ధంగా ఉంటే నీట్ అంశాన్ని పార్లమెంట్ ఎజెండాలో ఎందుకు చేర్చలేదు? ఎజెండాలో చర్చకు అవకాశం ఇచ్చి ఉంటే ఈ స్థాయిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశమే ఉండేది కాదు. దీనిపై ముందుగా కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం చూస్తే సమస్యను సకాలంలో పరిష్కరించడంలో అధికార పక్షం విఫలమైందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. సమస్యపై తగిన చిత్తశుద్ధి చూపకపోవడం వల్లే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ నిరసనలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా ప్రధాని నివాసం సమీపంలో కాంగ్రెస్ మూడు గంటలపాటు ధర్నా నిర్వహించింది. పార్లమెంట్ వాయిదా అనంతరం పాదయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ ఎంపీలు నేరుగా ప్రధాని నివాసం వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ ప్రధాని, కేంద్ర హోంమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

అనంతరం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని, రాత్రికి విడుదల చేశారు.

'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తొలిసారిగా స్పందించారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా ఉపయోగిస్తున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టకుండా పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు.

పార్లమెంట్‌లో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రధానమంత్రి నివాసం ఎదుట నిరసన చేపట్టిందని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య చర్చ కంటే రాజకీయ ప్రదర్శనకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థుల సమస్యల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు.



అయితే ప్రభుత్వం విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి కట్టుబడి ఉందని చెబుతున్న ధర్మేంద్ర ప్రధాన్, ఇంతకాలం ఎందుకు స్పందించలేదన్న ప్రశ్నకు కూడా సమాధానం చెప్పాలి.

ప్రతిపక్షంలో ఉన్న ఏ పార్టీ అయినా రాజకీయాలు చేస్తుంది. గతంలో బీజేపీ కూడా అదే చేసింది. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలపై పార్లమెంట్‌లో చర్చ జరగడం అత్యంత అవసరం. ఇటీవలి కాలంలో పార్లమెంట్‌లో సమర్థవంతమైన చర్చలు తగ్గిపోతున్నాయి. ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించే అవకాశాలు కనిపించడం లేదు. దీనికి ప్రధాన బాధ్యత అధికార పక్షంపైనే ఉంటుంది.

విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం నిజంగా చర్చించాలనుకుంటే నీట్ అంశాన్ని ఎజెండాలో ఎందుకు చేర్చలేదో స్పష్టం చేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంట్‌లో చర్చకు అవకాశం లేకపోతే వీధుల్లో ఆందోళనలు చేయడం సహజమే. పాలకపక్షం అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని కోరుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.

ప్రజలకు అవసరమైన అంశాలను గుర్తించి, పార్లమెంట్‌లో చర్చించి, పరిష్కార మార్గాలు చూపడం ప్రభుత్వ బాధ్యత. నీట్ అంశంపై సమగ్ర చర్చ జరిపి, భవిష్యత్తులో పేపర్ లీకేజీలకు అవకాశం లేకుండా, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన విధానాన్ని రూపొందించడం దేశ ప్రయోజనాలకు మంచిది.

# కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన

## హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో పొన్నం ఆందోళన

సిద్దిపేట, నేటిధాత్రి:

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో మంత్రి పొన్నం ప్రభాకర్ ధర్నాకు దిగారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అరెస్టులను నిరసిస్తూ మహాధర్నా నిర్వహించారు.

ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన శాంతియుత పార్లమెంట్ మార్చ్‌పై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పొన్నం తెలిపారు. నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరారు. నీట్ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరపాలని, పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర హోంమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.

ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. మహాధర్నాలో అన్ని మండలాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, న్యాయం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# నీట్‌పై కేంద్ర వైఖరి దారుణం

- విద్యార్థులపై లాఠీచార్జ్ అమానుషం
- రాహుల్‌కు మద్దతుగా నిత్యం ఆందోళనలు
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వెల్లడి

సంగారెడ్డి, నేటిధాత్రి:

మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు కల్పించలేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి విమర్శించారు.

బుధవారం సంగారెడ్డిలో విలేకరులతో మాట్లాడుతూ, గత మూడు రోజులుగా ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది యువత నిరసనలకు దిగారని తెలిపారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థులను రక్తం వచ్చేలా కొట్టడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు వెళ్లగా ఆయనను కూడా అరెస్టు చేశారని అన్నారు.

విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని తెలిపారు.

రాహుల్ గాంధీకి మద్దతుగా మంగళవారం హైదరాబాద్––ముంబై జాతీయ రహదారిని దిగ్బంధం చేశామని చెప్పారు. బుధవారం నల్ల దుస్తులతో నిరసన ర్యాలీ నిర్వహించామని, గురువారం కూడా ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

బ్లాక్ టీషర్టులు ధరించిన వెయ్యి మంది కాంగ్రెస్ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు విద్యార్థులకు మద్దతుగా ప్రతి రోజు నిరసన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. రాహుల్ గాంధీ ఆందోళన కొనసాగినంత కాలం సంగారెడ్డిలో కూడా నిరసనలు కొనసాగుతాయని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం

▸▸మార్త రఘుపతి గౌడ్..



పరకాల, నేటిధాత్రి: పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ప్రియాంకా గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడాన్ని పరకాల సమన్వయ కమిటీ సభ్యుడు మార్తా రఘుపతి గౌడ్ తీవ్రంగా ఖండించారు.జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేపట్టిన నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే చర్యలను కాంగ్రెస్ పార్టీ సహించదని ఆయన పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ - “విద్యార్థుల నొక్కడం ప్రజాస్వామ్యానికి అవమానం”

కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు క్యా తరాజు రమేష్...



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: NEET-UG 2026 సహా వివిధ పోటీ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై ఢిల్లీలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు నిర్బంధించడాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు క్యా తరాజు రమేష్ విలేకరుల సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

▸▸"విద్యార్థుల కోసం పోరాడితే జైలా?" – క్యా తరాజు రమేష్

క్యా తరాజు రమేష్ మాట్లాడుతూ, లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న NEET పేపర్ లీక్ అంశంపై న్యాయం కోసం గళం వినిపించినందుకు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని ఆరోపించారు. "కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తో చెలగాటమాడుతోంది. ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్నా, అవినీతి బయటపడుతున్నా బాధ్యత వహించకుండా, ప్రశ్నించిన వారిపైనే లాఠీచార్జ్ చేసి, అరెస్టులు చేస్తున్నారు. ఇది నియంతృత్వ ధోరణికి పరాకాష్ఠ" అని ఆయన అన్నారు. NEET మరియు ఇతర జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## కరీంనగర్ కి వన్నె తెచ్చిన నేత వినోద్ కుమార్ భూక్యా తిరుపతినాయక్,గడ్డి ప్రదీప్



కరీంనగర్, నేటిధాత్రి: మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్ పల్లి వినోద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని చింతకుంటలోని తెలంగాణ చౌక్ లో కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి 14 డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ హాజరై కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈసందర్భంగా తిరుపతి నాయక్, గడ్డి ప్రదీప్ లు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తూ అభివృద్ధి బాటలో నడిపించిన వినోద్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత స్థానాల్లో కొనసాగాలని ఆశించారు. కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ జాబితాలో లేకున్నా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి స్మార్ట్ సిటీ సాధించారని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరానికి దీటుగా కరీంనగర్ మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలిసి నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్రం సాధించడానికి కేసీఆర్ కి వెన్నంటు నిలిచిన నాయకులు వినోద్ కుమారని, భారత దేశంలోని పార్లమెంటులో ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు బాసటగా నిలిచిన నాయకులని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నాలుగు జాతీయ రహదారులు తీసుకువచ్చారని, వినోద్ కుమార్ కి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు రావాలని మనసారా దేవుని ప్రార్థిస్తూ వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, కమల్ గౌడ్, నరేందర్, స్వప్న, వరలక్ష్మీ, సుజాత, రాజు, పరశురాములు, కళ్యాణ్, సంపత్, వెంకీ, జాంగిరు, షకీల్, సాయి, రవీందర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి



▸▸శ్రీ చైతన్య హైస్కూల్లో షీ టీమ్ అవగాహన కార్యక్రమం

▸▸విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపేలక్ష్యం

▸▸నర్సంపేట టౌన్ సీఐ శ్రీనివాస్

నర్సంపేట,నేటిధాత్రి: చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని నర్సంపేట టౌన్ సీఐ శ్రీనివాస్ అన్నారు.నర్సంపేట పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్లో షీ టీమ్ ఎస్సై స్వాతి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టౌన్ సీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, మహిళలు, బాలికల పట్ల గౌరవ భావంతో వ్యవహరించాలని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సైబర్ నేరాలు, ర్యాగింగ్, వేధింపుల వంటి ఘటనలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే షీ టీమ్ లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.షీ టీమ్ ఎస్సై స్వాతి మాట్లాడుతూ, మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. ఈవ్‌టీజింగ్, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది పీసీలు తిరుపతి, మౌలాలి, మహిళా పోలీస్ కానిస్టేబుల్ నాగభవ్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమ నాయకుడికి మరో బాధ్యత

▸▸మొగుళ్ళపల్లి మండల జేఏసీ అధ్యక్షుడిగా చదువు అన్నారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక..



మొగుళ్ళపల్లి, నేటిధాత్రి: మలిదశ తెలంగాణ ఉద్యమంలో మొగుళ్ళపల్లి మండలానికి ఊపిరి పోసిన నాయకుడు చదువు అన్నారెడ్డి గారికి మరో కీలక బాధ్యత దక్కింది. మండల తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడిగా ఆయనను ఉద్యమకారులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బుధవారం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి లక్ష్మి గార్డెన్‌లో జరిగిన ఉద్యమకారుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన మలిదశ ఉద్యమకారుడు పున్నం రవి అన్నారెడ్డి పేరును ప్రకటించారు ముల్కలపల్లి గ్రామానికి చెందిన అన్నారెడ్డి గారు సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడిగా, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడిగా పని చేశారు. 2001లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచే పార్టీలో కొనసాగుతూ, మండలంలోని అన్ని పార్టీలను కలుపుకొని తెలంగాణ పొలిటికల్ జేఏసీని ఏర్పాటు చేసి దానికి నాయకత్వం వహించారు.

▸▸**ఉద్యమంలో కీలక పాత్ర....** మలిదశ ఉద్యమ సమయంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండలంలో సకలజనుల సమ్మె, రోడ్లపై వంటావార్పు, రహదారుల అష్టదిగ్బంధనం, రిలే నిరాహార దీక్షలు వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ప్రజలను ఉద్యమంలోకి చైతన్యవంతంగా తీసుకొచ్చినందుకు ఉద్యమకారులంతా ఆయన సేవలను గుర్తించారు.

▸▸**ఉద్యమకారుల హక్కులే లక్ష్యం.....** ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో, అన్నారెడ్డి గారి అనుభవాన్ని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ బాధ్యత అప్పగించినట్లు పున్నం రవి తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం చదువు అన్నారెడ్డి మాట్లాడుతూ, “ఉద్యమకారులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. మండలంలోని ప్రతి ఉద్యమకారుడి హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడతాను” అని అన్నారు.ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణ హితం-ప్లాస్టిక్ రహితం.



జహీరాబాద్, నేటిధాత్రి: ఝరాసంగం(కుప్పానగర్): మాటల్లో చెప్పడం కాదు.. చేతల్లో చూపించడమే అసలైన బోధన అని నిరూపించారు సంగారెడ్డి జిల్లా, ఝరాసంగం మండలంకు చెందిన ఉపాధ్యాయులు. నిత్యం తరగతి గదుల్లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఈ గురువులు, తమ ఆచరణతో సమాజానికి సరికొత్త సందేశాన్నిచ్చారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కుప్పానగర్ పాఠశాలలో జరుగుతున్న మండలస్థాయి శిక్షణ తరగతులకు హాజరైన వీరు ప్లాస్టిక్, ఫైబర్ ప్లేట్లను పూర్తిగా పక్కనబెట్టారు. తమ ఇళ్ల నుంచే స్టీలు ప్లేట్లు, గ్లాసులు, బాటిళ్లు వెంట తెచ్చుకున్నారు. మధ్యాహ్నం భోజన సమయంలో వాటిలోనే తింటూ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రతిఒక్కరూ సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌ను విడిచిపెట్టి, పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.పర్యావరణ హితం-ప్లాస్టిక్ రహితం అంటూ నినాదాలు సైతం చేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి యన్. శ్రీనివాస్, రిసోర్స్ ఉపాధ్యాయులు సురేష్, శ్రీనివాస్, బాల్ శెట్టి, శివచందర్, ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్, సీఆర్పీలు రాజు, షఫియొద్దీన్, చిరంజీవి, యం ఆర్ సీ సిబ్బంది శివకుమార్ మరియు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడం పై శ్రీశైలం ఆలయంలో పూజలు



జహీరాబాద్, నేటిధాత్రి: జహిరాబాద్: స్థానిక శాసన సభ సభ్యులు కొన్నింటి మాణిక్ రావు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మూడవసారి బిఅర్ఎస్ అభ్యర్దిగా పోటీ చేసి వరుసగా రెండవసారి అఖండ విజయం సాధించడంతో మంగళవారం నాడు ఝరాసంగం బిఅర్ఎస్ పార్టీ శ్రేణులు షైక్ సోహైల్, పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, కొత్తపల్లి శశివర్ధన్ రెడ్డి, పురం బసిరెడ్డి, సాయి పటేల్ లు ఆంధ్రప్రదేశ్ లోని చారిత్రాత్మక పుణ్యక్షేత్రం అయినా శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జహిరాబాద్ శాసన సభ సభ్యులు ప్రజాల ఆశీస్సులతో మూడుసార్లు పోటీచేసి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించినందున గత ఎన్నికల ముందు మాణిక్ రావు ఎమ్మెల్యేగా విజయం సాధించాలని స్వామివారితో వేడుకున్నందున విజయం సాధించడంతో స్వామివారికి మొక్కులు చెల్లించున్నామని, 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మాణిక్ రావు ప్రజాక్షేత్రంలో విజయం సాధించాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

## వారాహి నవరాత్రి ఉత్సవాలు.. శ్రీలలితా సహస్రనామ పారాయణం



వీణవంక, నేటిధాత్రి: వీణవంక మండల పరిధిలోని నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ పాదుకాపీఠం నందు గత 8 రోజులుగా శ్రీ భూ వారాహి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ భూవారాహి నవరాత్రి ఉత్సవమల సందర్భంగా బుధవారం 8వ రోజు విశేష కార్యక్రమం నిర్వహించారు. వారాహి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భవాని భజన మండలి, జమ్మికుంట శివాలయం వారి ఆధ్వర్యంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రతి రోజు నర్సింగాపూర్ లోని పాదుకా పీఠం నందు ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక పూజలు అభిషేక, హోమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ అధ్యామిక కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని తమ అనుకున్న కోరికలను నెరవేర్చాలని వారాహి మాతను దర్శించుకుంటున్నారు.ఈ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు శ్రీ వారాహి అమ్మవారి అనుగ్రహం తో భక్తి శ్రద్దలతో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, ఇతర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జిలతో నిరసన.



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: నీట్ పేపర్ లీకేజీ అంశంపై పార్లమెంట్ లో నిరసన వ్యక్తం చేసిన ప్రతిపక్ష ఎంపీల అరెస్టులను ఖండిస్తూ బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగరేణి ఠాగూర్ స్టేడియం ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.

నిరసన కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు.

దేశ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ కి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేసిన ఎంపీలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు బీమా మల్లేష్, గుర్రం శ్రీనివాస్, కూతురు ప్రభాకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, ఎండి యాకుబ్ అలీ, నక్క శ్రీనివాస్, పనాస రాజు, మొట్ట సుధాకర్, గోపు రాజం, దాముక రమేష్, పచ్చిక లక్ష్మారెడ్డి, ఎర్రబెల్లి రాజేష్, పోగుల లచ్చయ్య, మహిళా నాయకురాళ్ళు పుష్ప,పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా బీరంగూడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన

▸▸పాల్గొన నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్



పాటన్‌చేరు, నేటిధాత్రి: విద్యార్థులపై పోలీసుల దాడులకు నిరసనగా ఢిల్లీలో ప్రధాని నివాసాన్ని ముట్టడించే కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ బీరంగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

బీరంగూడ డివిజన్ పరిధిలోని గుట్ట కమాన్ వద్ద అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని శ్రీవారిని వేడుకున్న ఎమ్మెల్యే దొంతి

▸▸తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే....



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, నర్సంపేట నియోజకవర్గంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వర్గాలు తెలిపాయి.

## కాటారం లో ఘనంగా శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవ వేడుకలు



కాటారం, నేటిధాత్రి: కాటారం మండల కేంద్రం లోని అయ్యప్ప దేవాలయం లో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడునని జల్లారపు బాపూరావు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం రోజున అయ్యప్ప దేవాలయం లో మంగళ హారతి హరేకృష్ణ మహామంత్ర సంకీర్తనలు భక్తి గీతాలు కీర్తనలు మహాప్రసాదం వితరణ జరుపబడునని తెలిపారు అనంతరం అయ్యప్ప దేవాలయం నుండి మధ్యాహ్నం 3:30నుండి రాత్రి 9:00గంటల వరకు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవ జరుగును కావున భక్తులు అందరూ పాల్గొని ఈ రథయాత్ర మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమం లో కొట్టె శంకరయ్య బొమ్మన భాస్కర్ మద్ది నవీన్ బీరెల్లి అంజయ్య జంగ సమ్మయ్య పల్నాటి బలరాం అల్లాడి శ్రీనివాస్ పవిత్ర శ్రీనివాస్ పసుల సంతోష్ కలికోట శ్రీనివాస్ కౌటాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ పరకాలలో నిరసన ర్యాలీ



పరకాల, నేటిధాత్రి: ఏఐసీసీ అగ్ర నాయకులు,లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరియు ఇతర ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ పరకాలలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష నాయకుల గొంతును అణిచివేసే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ర్యాలీ అనంతరం నిరసనకారులు అంబేద్కర్ సెంటర్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

## మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోదీ దిష్టి బొమ్మ దగ్ధం.



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిన్న దేశ రాజధాని ఢిల్లీ లో కేంద్ర ప్రభుత్వం లిలోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఎఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే ,ఎంపీ ప్రియాంక గాంధీ నిర్బంధించడం ఖండిస్తూ, నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూబుధవారం రోజున చిట్యాల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేసి, నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతగా రాజీనామా డిమాండ్ ను కనీసం బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదు ,పేపర్ లీక్ తో 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారు. యువతపై పోలీస్ దమనకాండను వ్యతిరేకిస్తూ ప్రధాని నివాసం వద్ద నిరసన చేపట్టిన కాంగ్రెస్ జాతీయ కాంగ్రెస్ నేతలందరినీ అరెస్టు చేయడానికి ఖండిస్తూ.. రాహుల్ గాంధీ గారికి అండగా యూత్ కాంగ్రెస్ పక్షాన మోదీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగిందాని వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో లిచిట్యాల మాజీ సర్పంచ్ చిలుకల రాయకొముౌరు, చిట్యాల టౌన్ అధ్యక్షుడు గంగాధర రవి, మాజీ ఎంపీటీసీ కట్కూరి నరేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుర్రపు తిరుపతి, సీనియర్ నాయకులు దబ్బేట రవి, ఆరేపల్లి నర్సింహ రాములు, వార్డ్ సభ్యుడు శనిగరపు మొగిలి, సరిగోముల సదయ్య, యూత్ మండల నాయకులు బొమ్మ కిరణ్, గోల్కొండ నాగరాజు, చిరంజీవి, సుమన్, శివ, ఏకు కిషన్, భాను , రాజు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ సిరిసిల్లలో కాంగ్రెస్ నిరసన



**సిరిసిల్ల, నేటిధాత్రి:** ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్, సర్పంచ్ లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మాంగల్య షాపింగ్ మాల్ గ్రాండ్ లాంచ్

- ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.
- ప్రముఖ సినీనటి ఆషిక రంగనాథ్ సందడి

**కోదాడ, నేటిధాత్రి:** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాంగల్య షాపింగ్ మాల్ ను స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి బుధవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ కోదాడ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజలకు అత్యాధునిక మోడల్స్, నాణ్యమైన వస్త్రాలు ఒకే చోట లభించేలా మాంగల్య షాపింగ్ మాల్ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ప్రముఖ సినీనటి ఆశికా రంగనాథ్ ప్రత్యేక అతిథిగా హాజరై సందడి చేశారు. మాల్‌లోని పలు విభాగాలను సందర్శించిన ఆశికా,





నూతన వస్త్ర శ్రేణిని, డిజైన్‌లను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం వేదికపై పాటలకు సరదాగా స్టెప్పులు వేసి అక్కడున్న యువతలో ఎనలేని జోష్ నింపారు. సినీనటిని చూడటానికి, సెల్ఫీలు దిగడానికి అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాల్ యాజమాన్యం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి, నటి ఆశికా రంగనాథ్‌కు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నెని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, షాపింగ్ మాల్ నిర్వాహకులు కాసం నమాశివాయ, మల్లికార్జున్, కేదారి, శివ, నాని, అరుణ్ పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసం సందర్భంగా కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు


**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆషాఢ మాసం సందర్భంగా మంగళవారం నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కూరగాయలతో అలంకరణ అమ్మవారికి ప్రత్యేక పూజలు అదేవిధంగా బుధవారం నాడు పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు కార్యక్రమము ప్రత్యేక పూజలు నిర్వహించామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాం మహిళా సంఘం అధ్యక్షురాలు పిన్నశ్రీ వసంత తెలిపారు

ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాం మాట్లాడుతూ వర్షాలు కురిసి రైతులు ప్రజలు తాగునీరు పుష్కలంగా ఉండాలని సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని చెప్పారు అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని కోరారు ఈ పూజ ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నేత సబి రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ చిత్తారి ప్రభాకర్ రావు ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకొండ రమేష్ చంద్ర ఆర్యవైశ్య సంఘం గౌరవ నాగబండి యాదగిరి వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్



శెట్టి ఏపూరి శ్రీనివాసులు ఎలిశెట్టి వెంకటేష్ వై వెంకటేష్ చవ్వ పందరయ్య తాడిపర్తి వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ నేత చక్కయ్య శెట్టి ఆకుతోట రాఘవేంద్ర పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కట్ట సుబ్బయ్య శెట్టి మాజీ ఉపాధ్యక్షులు శివ సాయినాథ్ మున్సిపల్ చైర్మన్ మాదవి ఆర్యవైశ్య సహాయనిధి వైస్ చైర్మన్ కొండూరు మంజుల పురుషోత్తం కొండూరు నవీన్ ఆర్యవైశ్య మహిళలు గుబ్బ ఆర్యవైశ్య మహిళలు భక్తులు పాల్గొన్నారు గుబ్బ మాధవి సంధ్య సరిత కలకొండ భాగ్యలక్ష్మి ఆకుతోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం భక్తులకు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాం మాట్లాడుతూ మెట్టుపల్లి దగ్గర పట్టణ ఆర్యవైశ్య సంఘానికి చెందిన ఖాళీ స్థలం ఉన్నదని స్థలంలో ఫంక్షన్ హాల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి సహకరిస్తామని చెప్పారని అదేవిధంగా ప్లాన్ రూపకల్పన చేసి తనకు ఇవ్వాలని చెప్పారని బచ్చు రామ్ చెప్పారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకొండ రమేష్ చంద్ర సహకారం వనపర్తి ఆర్యవైశ్య పెద్దలు మాజీ అధ్యక్షులు గతంలో వనపర్తి ఆర్యవైశ్య సంఘానికి అమ్మవారి దేవాలయానికి సేవలందించారని వారిని ఆదర్శంగా తీసుకొని త్వరలో శంకుస్థాపన కార్యక్రమం చేపడతామని బచ్చు రామ్ చెప్పారు వనపర్తి లో ఆర్యవైశ్య సంఘం చెందిన మార్కెట్ యార్డులో స్థలం ఉన్నదని ఆ స్థలం కూడా వనపర్తి ఆర్యవైశ్య సంఘానికి వినియోగంలోకి తెస్తామని చెప్పారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ సహకారం తీసుకొని మెట్టుపల్లి దగ్గర ఖాళీ స్థలం వనపర్తి మార్కెట్ యా బుద్ధుం గుండులో శ్రీ గణేష్ దేవాలయం పక్కన ఉన్న స్థలాన్ని వినియోగంలోకి తెస్తామని చెప్పారు

## వివాహ వలిమా వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జహీరాబాద్ "ఆర్సి" ఇంచార్జ్ "నేటి ధాత్రి" విలేకరి రబ్బానీ మేనమామ మహమ్మద్ గౌస్ ఉద్దీన్ కుమారుడు మహమ్మద్ ఐజేక్ వివాహ వలిమా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ వలిమా వేడుకల్లో మాజీ ఎంపీపీ బి.సంఘమేశ్వర్, సిద్దు రవిద్,యస్.గోపాల్, చెంగల్ జైపాల్,రాంచందర్, తది తరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్....

**జగిత్యాల, నేటిధాత్రి:** బుధవారం రోజున జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుల్లపేట గ్రామంలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను, అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను తనిఖీ చేశారు. భవన నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాలతో చేపట్టాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా అన్ని సౌకర్యాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో



నిర్మాణంలో ఉన్న పల్లె దవాఖాన నూతన భవనం, వీవో భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దావఖానా భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీవో భవనాలను అన్ని మౌలిక వసతులతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....



ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న ప్రతి ప్రభుత్వ భవనం దీర్ఘకాలం ఉపయోగపడేలా నిర్మించాలని, పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ షాదాబ్ హాకీం, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా దాశరథి 102వ జయంతి వేడుకలు

**పరకాల, నేటిధాత్రి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని తన కవిత్వంలో ప్రతిబింబింపజేసి,నిజాం నిరంకుశ పాలనపై అక్షరాయుధంతో పోరాడిన మహాకవి దాశరథికి ఈ సందర్భంగా అధ్యాపకులు,విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్ దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్య జీవితం, రచనలు,సాహిత్య ప్రస్థానం గురించి విద్యార్థులకు వివరించారు. తెలంగాణ సంస్కృతి, భాష, ప్రజల ఆత్మగౌరవానికి దాశరథి సాహిత్యం ప్రతీకగా నిలిచిందని




పేర్కొన్నారు. తెలుగు సహాయ ఆచార్యులు ఆర్. ఈశ్వరయ్య మాట్లాడుతూ దాశరథి తిమిరంతో సమరం నడిపిన అమరకవి అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించినందుకు జైలు శిక్ష అనుభవించిన దాశరథి,తన అక్షరాలతో ప్రజల్లో చైతన్యం నింపారని తెలిపారు. ఆయన రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లయ్య,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎలిషాల అశోక్,తెలుగు సహాయ ఆచార్యులు ఆర్. ఈశ్వరయ్య,అధ్యాపకులు డాక్టర్ బి.విజయపాల్ రెడ్డి,డాక్టర్ కె.జగదీష్ బాబు,డాక్టర్ టి.భీమ్ రావు,బి.మహేంద్రరావు,ఎం.సమ్మయ్య,కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి.రాజేశ్వర్ కుమార్,డాక్టర్ డి.సంజయ్ కుమార్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రిని బర్తరఫ్ చేసేంతవరకు ఉద్యమం ఆగదు

**చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్.**

**నడిగూడెం, నేటిధాత్రి:** నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని లేనిపక్షంలో ప్రధాని మోదీ విద్యా మంత్రిని బర్తరఫ్ చేయాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పార్లమెంటులో నీట్ పై చర్చ పెట్టాలని కోరుతూ మంగళవారం సాయంత్రం ప్రధాని మోదీ ఇంటి ముందు శాంతి యుతంగా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,కేసీ వేణుగోపాల్ లను అక్రమఅరెస్టు ను నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశం మేరకు నడిగూడెం మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ మాట్లాడుతూ 22 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, అమరులైన 22 మంది విద్యార్థులకు కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రి మండలి నుండి బర్తరఫ్ చేయాలన్నారు. నీట్ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. అనంతరం నల్ల రిబ్బన్లు నోటికి కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్ర సర్పంచ్ దున్నా శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచులు భూత్కూరి వెంకటరెడ్డి, కంభంపాటి సరిత చైతన్య,వేల్పుల సోమయ్య,దాట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, కార్యదర్శి గుర్రం నీలిమ గాంధీ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గడ్డం మల్లేష్ యాదవ్, దేవబత్తిని రమేష్ ప్రసాద్,పాతకోట్ల నాగేశ్వరరావు, కాసాని శివలింగం, తుమ్మల సుబ్బారావు,బొడ్డు గోవర్ధన్,గుండు విజయ రామారావు, అనంతుల ఉపేందర్, నూకపంగు వెంకటేశ్వర్లు బాణాల సతీష్ కుమార్, నేలమర్రి శ్యామ్,షేక్ మౌలానా,పల్లపు గోపాల్,కంభంపాటి శ్రీనివాస్,కాసాని శివకృష్ణ,గుంజ తిరుమలేష్, శ్రీరాముల శ్రీనివాస్, కొల్లి వెంకట్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపైకి వదిలేస్తే గోశాలకు తరలిస్తాం.

**మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ....**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆవులు, గేదెలు బహిరంగ ప్రదేశాలలో విచ్చలవిడిగా రోడ్లపై సంచరిస్తున్నాయని, వాహన ప్రమాదాలకు కారణమవుతున్నాయని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పుర ప్రజల నుండి వినతులు వచ్చిన నేపథ్యంలో అట్టి పశువులను పశువుల యజమానులు మూడు రోజులలో తమ ఆధీనంలోకి తీసుకోవాలని, లేనియెడల అట్టి పశువులను గోశాలలకు తరలించడం జరుగుతుందని మునిసిపాలిటీ కమిషనర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పత్రికా ప్రకటన వెలువడిన నుండి మూడు రోజులలో పశువులను పశువుల యజమానులు తమ ఇంటికి తీసుకువెళ్లాలని, లేనట్లయితే గోశాలలకు తరలిస్తామని స్పష్టం చేశారు.

# వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**మందమర్రి, నేటిధాత్రి:** వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రెండో జోన్ 13వ వార్డు పరిధిలో ఉన్న పోచమ్మ ఆలయంలో పోచమ్మ తల్లికి అభిషేకం, ఓడి బియ్యం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక ప్రజలు, వెలుగు సమాఖ్య సభ్యులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ఆరుతడి పంటల సాగుతోనే రైతులకు లాభం



- ఎల్‌నినో ప్రభావంతో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు: ఏవో కృష్ణ కుమార్:

**నర్సంపేట, నేటిధాత్రి:** ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ వానాకాలంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవచ్చని, అందువల్ల రైతులు వరి పంటకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. బుధవారం పర్శనాయక్ తండా, కమ్మపల్లి, ఇప్పల్ తండా, మహేశ్వరం గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురిసే పరిస్థితి లేకపోవడంతో వరి నాట్లు వేస్తే సాగునీటి కొరత ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు ప్రత్యామ్నాయంగా అపరాలు, జొన్న, చిరుధాన్యాలు, కూరగాయలు తదితర తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. చెరువుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వరి సాగును నివారించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పల్ తండా సర్పంచ్ బానోతు మైబు, కమ్మెపల్లి సర్పంచ్ మిట్టగాపాల లక్ష్మి, పర్శనాయక్ తండా కౌన్సిలర్ నవీన్ నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, వినాయకర్, అబిద్ హుస్సేన్, సింధు తదితర రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు శాఖల సమన్వయం అవసరం



**పరకాల పర్యటనలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య సూచనలు**

**పరకాల, నేటిధాత్రి:** సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వైద్య,ఆరోగ్యశాఖ సిబ్బంది మున్సిపల్,పంచాయతీ,రెవెన్యూ శాఖలతో సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. బుధవారం పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిసీహెచ్ఎస్ డాక్టర్. వంశీకృష్ణతో కలిసి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఫీవర్ వార్డును పరిశీలించారు. గ్రామాల్లో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించే సమయంలో జ్వరం,ఇతర అనారోగ్య లక్షణాలతో బాధపడుతున్న వారిని సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రెఫర్ చేయాలని



సిబ్బందికి సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్య సేవల కోసం వారిని సామాజిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని పేర్కొన్నారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న పరకాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. అలాగే పీపీపీ యూనిట్ పరకాలలో నిర్వహిస్తున్న ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యాక్సిన్ల నిల్వ విధానం,అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ల వివరాలను తెలుసుకుని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌ను డీసీహెచ్ఎస్ డాక్టర్ వంశీకృష్ణతో కలిసి పరిశీలించి, సేవలను మరింత మెరుగుపరిచే దిశగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ కుమార్,వైద్య సిబ్బంది మరియు ఇతర ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.


# కోహిర్ మండల మరియు పట్టణ బిఎల్ఏ. ఎస్ తో (ఎస్ఐఆర్) సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన

**మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్....**



**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహిర్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో కోహిర్ మండల మరియు పట్టణ బూత్ లెవెల్ ఏజెంట్ల ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర పునశ్చరణ) కార్యక్రమంపై సమీక్షా సమావేశం మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటరు నమోదు ప్రక్రియ, ఎన్యూమరేషన్ ఫారమ్‌ల భర్తీ, ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రతి అర్హులైన ఓటర్లను నమోదు చేయడం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డా॥ఏ. చంద్రశేఖర్ మాట్లాడుతూ, "ప్రతి అర్హులైన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యత. ప్రతి ఇంటికి చేరుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని" పార్టీ నాయకులు, కోఆర్డినేటర్లు, బీఎల్ఏలు మరియు కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయం అందిస్తూ, ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో జహీరాబాద్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, అసెంబ్లీ కో-ఆర్డినేటీర్ మహమ్మద్ గౌస్, కోహిర్ మునిసిపల్ ఛైర్మెన్ అశోక్ కుమార్ ,కోహిర్ మండల అధ్యక్షులు సువర్ణ-మల్లన్న పాటిల్ ,పట్టణ అధ్యక్షులు ముజాఫ్ఫార్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్షద్ అలీ, మాజీ పట్టణ అధ్యక్షులు శంషీర్ అలీ,నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్,మునిసిపల్ వైస్ చైర్మన్ హన్నన్ జావీద్,కౌన్సిలర్లు సర్పంచులు,బిఎల్ఏలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి



**మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్"**

**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, నిర్దిష్టంగా పూర్తి చేయాలని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ బీఎల్ఓలు, బీఎల్ఏలకు సూచించారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని 20వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సర్వే కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీరామోజు రోజారాణి, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వార్డులోని ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బీఎల్ఓలు, బీఎల్ఏలు క్షుణ్ణంగా నమోదు చేయాలని, అవసరమైన సవరణలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరికి పూర్తి సహకారం అందించి, వారి ఓటు హక్కు పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నల్ల భారతి,బీఎల్ఓలు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై రాజీ లేదు.. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**●హైవేలపై అక్రమ పార్కింగ్, ఆక్రమణల తొలగింపునకు డెడ్ లైన్ జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్...**



**సూర్యాపేట, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాదంలో పోయే ప్రతి ప్రాణం అత్యంత విలువైందని, ఇకపై రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులపై వ్యక్తిగత శిక్షలు, భారీ జరిమానాలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ హెచ్చరించారు. రాజస్థాన్, రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన భారీ ప్రమాదాలను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించిన నేపథ్యంలో.. జిల్లా స్థాయిలో రవాణా, రెవెన్యూ, విద్య, వైద్యం, పోలీస్, ఆర్ అండ్ బి, పంచాయతీ, నేషనల్ హైవే అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి రోడ్లపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను వెంటనే గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే 45 రోజుల్లోగా ప్రమాదకర ప్రాంతాల పూర్తి జాబితాను సిద్ధం చేయాలని, 4 నెలల్లోగా ఆయా ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ ఎల్ఈడి లైట్లు, స్పీడ్ కెమెరాలు, రెట్రో-రిఫ్లెక్టివ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు.

**●హైవేలపై అక్రమ పార్కింగ్ చేస్తే చలానానే...** జాతీయ రహదారుల మెయిన్ రోడ్డు, పక్కన ఉన్న షోల్డర్స్‌పై భారీ వాహనాలను పార్క్ చేయడంపై పూర్తి నిషేధం అని తెలిపారు. వాహనాలను కేవలం నిర్దేశిత లే-బై ప్రాంతాల్లో లేదా పెట్రోల్ బంకుల వద్ద మాత్రమే ఆపాలని సూచించారు. ప్రతి 75 కిలోమీటర్లకు ఒక లే-బై సదుపాయం ఉండేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు మీరితే ఈ-చలానా, జీపీఎస్ ఆధారిత ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణల తొలగింపునకు గడువు హైవేల పక్కన నిబంధనలకు విరుద్ధంగా వెలసిన దాబాలు, హోటళ్లు, వాణిజ్య నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. కొత్తగా ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని, పాత అనుమతులను 30 రోజుల్లోగా సమీక్షించి, అక్రమంగా ఉంటే రద్దు చేయాలని తెలిపారు. డ్రోన్ సర్వేల ద్వారా ఆక్రమణలను తొలగించాలన్నారు.

**●రూ. 1.5 లక్షల వరకు ఉచితం...** ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి 75 కిలోమీటర్లకు ఒక బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని,ట్రామా కేర్ సెంటర్లను మ్యాపింగ్ చేసి, బాధితులకు రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించే పథకాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు.

**●ప్రతి 15 రోజులకోసారి రివ్యూ...** రోడ్డు భద్రతపై కేవలం మాటలు కాకుండా చేతల్లో చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి 15 రోజులకోసారి ఫాలో-అప్ మీటింగ్ ఉంటుందని, ఆర్టికల్ 21 ప్రకారం పౌరుల జీవించే హక్కును కాపాడటమే అధికారుల తొలి ప్రాధాన్యత కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ ప్రేమ్ రాజ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఆర్డీవో పురుషోత్తం రెడ్డి, డిపిఓ యాదగిరి, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, డీఈఓ అశోక్, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగాపూర్ చోరీ కేసులో పోలీసుల సక్సెస్.. 24 గంటల్లోనే నిందితుడి అరెస్ట్



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగాపూర్ గ్రామంలో జరిగిన చోరీ కేసును రాయికోడ్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. కాలిమొల్ల నాగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంటి తాళం పగులగొట్టి సుమారు 20 తులాల వెండి పట్టీలు, శాంసంగ్ మొబైల్ ఫోన్‌ను అపహరించిన ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సమాచారం, ఇతర సాక్ష్యాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో సంగాపూర్ గ్రామానికి చెందిన మడిగడ్డ బసవరాజ్ చోరీకి పాల్పడినట్లు గుర్తించి 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా కోర్టు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. ఈ సందర్భంగా రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ, నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# జైపూర్ లో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



**జిల్లా వ్యవసాయ అధికారిణి ఇ.సురేఖ...**

**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ లో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు రైతులు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పీ) కంటే ఒక్క రూపాయి కూడా అధికంగా చెల్లించి ఎరువులు కొనుగోలు చేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారిణి ఇ. సురేఖ సూచించారు. బుధవారం జైపూర్ మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను ఆమె సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ప్రసాద్, మండల వ్యవసాయ అధికారిణి సయ్యద్ ఖుదసియా గుల్రెజ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా డీఏపీ,యూరియా తదితర ఎరువుల నిల్వలు,విక్రయ రికార్డులు,స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు,ధరల ప్రదర్శన బోర్డులను పరిశీలించారు. అలాగే అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి ఎరువులు ఏ ధరకు విక్రయిస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ రైతులు ఎరువులు కొనుగోలు చేసే ప్రతి సందర్భంలో తప్పనిసరిగా కంప్యూటర్ బిల్లు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన బిల్లులను భవిష్యత్తు అవసరాల కోసం భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎవరైనా డీలర్లు ఎంఆర్‌పీ కంటే అధిక ధర వసూలు చేసినా,ఎరువులతో పాటు ఇతర ఉత్పత్తులను బలవంతంగా కొనుగోలు చేయించాలని ఒత్తిడి చేసినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎరువుల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని,ప్రతి విక్రయానికి రైతులకు తప్పనిసరిగా కంప్యూటర్ బిల్లు ఇవ్వాలని, దుకాణాల్లో నిల్వలు,ధరల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. రైతుల నుంచి అదనపు ధర వసూలు చేయడం,ఇతర వస్తువులు కొనుగోలు చేయాలని బలవంతం చేయడం నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. కఠిన చర్యలు తప్పవు ఫర్టిలైజర్ (కంట్రోల్) ఆర్డర్--1985 నిబంధనలను ఉల్లంఘించి ఎంఆర్‌పీ కంటే అధిక ధరకు ఎరువులు విక్రయించినా,ఇతర అక్రమాలకు పాల్పడినా సంబంధిత డీలర్లపై లైసెన్స్ సస్పెన్షన్,రద్దు,కేసుల నమోదు సహా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారిణి స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,ఎలాంటి ఫిర్యాదులున్నా రైతులు నిర్భయంగా సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**అమీన్‌పూర్, బీరంగూడ లో16.53 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం....**

**సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, స్మశాన వాటిక అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామిశంకుస్థాపన.**



**పఠాన్‌చేరు, నేటిధాత్రి:** అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో చేపడుతున్న

ఈ పనులు పూర్తయితే ప్రాంతంలో రవాణా, పారిశుధ్యం, పౌర సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి.

ఈ సందర్భంగా నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. అలాగే పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ప్రధాన

రహదారుల సౌందర్యవంతీకరణతో పాటు వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సెంట్రల్

మీడియన్ల అభివృద్ధి పనులను కూడా ప్రారంభించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ పనుల ద్వారా అమీన్‌పూర్ ప్రాంతంలో పౌర సౌకర్యాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానికులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలతో రైతాంగానికి తీవ్ర నష్టం

**రైతు సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నిరసన రాస్తారోకో....**




**వరంగల్, నేటిధాత్రి:** అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలతో దేశీయ వ్యవసాయం దివాలా తీసి రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతారని తక్షణమే ఆ ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్,జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్, కుసుంబా బాబురావు, రాచర్ల బాలరాజు,చుక్క మొగిలి, సుదమల్ల భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నిరసన రాస్తారోకో చేపట్టి పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని అందులో భాగంగానే అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నదని ఈ ఒప్పంద అమలు అయితే దేశంలోని రైతాంగం దివాలా తీయడం ఖాయమని ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన మోడీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అమెరికా లాంటి దేశాల నుంచి పత్తి మొక్కజొన్న సోయాబీన్ పాల ఉత్పత్తులు దిగుమతి చేసుకోవడం ఆందోళనకరమన్నారు. దేశీయ రైతులు అందించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయకుండా ఉత్పత్తి ఖర్చులు పెంచి సన్నా చిన్నకారు రైతులను వ్యవసాయం నుంచి దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు విడనాడి అమెరికాతో స్వేచ్ఛ వానిచే ఒప్పందాలను ఉపసంహరించుకొని రైతులకు అనుకూల విధానాలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే ఢిల్లీ తరహా రైతాంగ ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు నర్ర ప్రతాప్, ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్, సుంచు జగదీశ్వర్, ఓదెల రాజన్న, మైదం పాణి, అప్పనపురి నర్సయ్య, వినోద,పూలమ్మ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎల్ఐసి పాలసీదారు కుటుంబానికి చెక్కు అందజేత.



**కేసముద్రం, నేటిధాత్రి:** ఇటీవల మండలం లోని కేసముద్రం విలేజీ కి చెందిన ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి మరణించగా వారి కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ఏజెంట్ కముటం స్వామి బుధవారం రెండు లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల చెక్కును మృతిని భార్య ఉట్కూరి అనసూర్య, కుమారుడు ఉట్కూరి శివ లకు అందచేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ పాలసీ దారుల ప్రయోజనమే మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మా పాలసీ దారుడు శ్రీనివాస్ కుటుంబం మాకు డాక్యుమెంట్లు అందజేసిన గంట సేపట్లో భీమా డబ్బులు ఇప్పించామన్నారు. దీనికి సహకరించిన మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ భాను, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సత్యం క్లెయిమ్స్ ఎట రవి కుమార్ హెచ్ జి ఏ రాజేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ భీమా రంగ సంస్థల లో వంద శాతం క్లెయిమ్స్ సెటిల్మెంట్ చేసే ఏకైక సంస్థ ఎల్ఐసి అన్నారు. ఈ కార్యక్రమంలో కముటం శ్రీధర్, రడం చిన్న వెంకన్న లు పాల్గొన్నారు.

# దాశరథి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ




**సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో దాశరథి విశేష కృషి...**

**కరస్పాండెంట్ చిర్ర యకాంతం గౌడ్....**

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం ప్రముఖ కవి, తెలంగాణ మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్యులు తెలంగాణ సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తన కవితలు, కావ్యాల ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో దాశరథి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. విద్యార్థులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విద్యాభ్యాసంతో పాటు సాహిత్యంపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దాశరథి రచనలు, సాహిత్య విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా బాట కార్యక్రమం ఇనుగుర్తి (సెక్షన్ )మండలం




**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలంలోని మహమూద్ పట్నం గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఏ డి ఈ రాములు, అసిస్టెంట్ ఇంజనీర్ కె. రాజు, విద్యుత్ శాఖ సిబ్బంది, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు మరియు గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

**తెలియజేసిన ముఖ్యమైన సూచనలు:**

1 వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని.

2 విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే 1912 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని గ్రామస్థులకు తెలియజేశారు.

3.జే ఐ వైర్లకు దండలు మాదిరిగా కట్టి బట్టలు ఆరవేయ కూడదని.

4.తడి చేతులతో ఎట్టి పరిస్థితుల్లోనూ స్విచ్‌లు ఆన్ చేయ కూడదని.

5.వ్యవసాయ మోటార్లు మరియు స్టార్టర్లకు తప్పనిసరిగా ఎర్తింగ్ ఏర్పాటు చేసు కోవాలని.

6.వర్షాకాలంలో విద్యుత్ ఐరన్ పోల్స్ మరియు స్తంభాలను తాక కూడదని.

7.నాణ్యమైన సర్వీస్ వైర్‌ను ఉపయో గించాలని. ఇన్సులేషన్ ఫెయిల్ అయిన సర్వీస్ వైర్లను వెంటనే మార్చు కోవాలని తెలిపారు.

8 డి టి ఆర్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఏవైనా సమస్యలు ఉంటే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇస్తే వారు వచ్చి సమస్యను పరిష్కరిస్తారని.

9 రైతులు స్వయంగా డి టి ఆర్ మరియు ఏ బి బి స్విచ్‌లను ఆపరేట్ చేసి మరమ్మతు పనులు చేయ కూడదని. ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్ శాఖ సిబ్బందికి మాత్రమే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించి, విద్యుత్‌ను సురక్షితంగా వినియోగించాలని సూచించారు. గ్రామస్థులు విద్యుత్ ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో ఏ డి ఈ, రాములు నాయక్, ఏఈ రాజు, వేణు ఏ ఎల్ ఎం మరియు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఆల్ రౌండర్ మహ్మద్ జిషాన్ ను సన్మానించిన

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..**




**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యూ ఢిల్లీ సిరిపురం చాంద్ త్యాగి క్రికెట్ స్టేడియంలో జరిగిన క్రికెట్ ట్యాలెంట్ ప్రీమియర్ లీగ్ (టిపిఎల్)మ్యాచ్ లో గెలుపొందిన జహీరాబాద్ మండలం మల్చల్మా గ్రామానికి చెందిన క్రికెట్ ఆల్ రౌండర్ మహ్మద్ జిషాన్ ను సన్మానించిన ఎస్సి కార్పొరే షన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం, ఈ కార్యక్ర మంలో శివకుమార్, యస్.గోపాల్, మహ్మద్ సలీమ్, యం.మల్లేశం, చెంగల్ జైపాల్, యం.డి. సాదిక్, అనిల్, యం.డి.మౌలానా, అర్బాస్, రెహాన్, సైఫ్, సల్మాన్, తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం



**▶▶కేజీబీవీని పరిశీలించిన కలెక్టర్ కుమార్ దీపక్....**

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.బుధవారం నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సీఐ రవీందర్‌తో కలిసి సందర్శించిన ఆయన పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

**▶▶కేజీబీవీలో అభివృద్ధి పనుల పరిశీలన.....** పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు,భోజనశాల,వంటశాల,అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, బాలికల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**▶▶పోషకాహారం,సమయపాలనపై సూచనలు..** విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన భోజనం,శుద్ధమైన తాగునీరు అందించాలని సూచించారు.ఇంటర్మీడియట్ బీపీసీ విద్యార్థులతో మాట్లాడి బోధన నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతో పాటు వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



**▶▶ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి**

నస్పూర్,మందమర్రి,బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించిన కలెక్టర్,ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమీక్షించారు.ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని,బూత్ స్థాయి అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో బీఎల్‌ఏలు, వాలంటీర్లు, యువత సహకారాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

**▶▶రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ఆదేశాలు**

భూభారతి,సాదా బైనామా,రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కార తీరును కలెక్టర్ సమీక్షించారు.బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

**▶▶సింగరేణి ఓపెన్‌కాస్ట్ స్థలాల పరిశీలన.....** అనంతరం కాసిపేట,తాండూర్ ప్రాంతాల్లో సింగరేణి నూతన ఓపెన్‌కాస్ట్ గనుల ప్రతిపాదిత స్థలాలను సంబంధిత రెవెన్యూ అధికారులు,సింగరేణి జనరల్ మేనేజర్లతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం



**▶▶వంద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు...**

**గీసుకొండ, నేటిధాత్రి:** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో గీసుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ నమ్రత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ సుభాష్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో దాదాపు వంద మొక్కలను నాటారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు అనంతుల కుమారస్వామి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాలంటే విస్తృతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం అవసరమని పేర్కొన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం అందరి కర్తవ్యమని పిలుపునిచ్చారు.స్థానిక సామాజిక సేవకుడు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ సూచన మేరకు గతంలో ఈ పాఠశాలకు సుమారు రూ.2 లక్షల విలువైన డెస్క్ బెంచీలను అందజేసినట్లు తెలిపారు. అలాగే లక్ష్మీనారాయణ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన విశాలమైన క్రీడా మైదానంలో ప్రస్తుతం మొక్కలు నాటడం సంతోషకరమని, గ్రామస్థుల సహకారం ఉంటే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రోగ్రాం కన్వీనర్ మామిడాల రమేష్ బాబు, కో-కన్వీనర్ జల్లిపల్లి మురళీధరాచారి, సీనియర్ సభ్యులు ఎల్లంకి రాజయ్య, మామిడాల సుధాకర్, తోట వెంకట నాగరాజు, పుస్కూరి ధర్మేంద్ర, గ్రామ ఉపసర్పంచ్ కోట ప్రమోద్, స్థానికులు కర్ణకంటి రాంమూర్తి, రామా కుమారస్వామి, బండారి నరేందర్, ఉభయ పాఠశాలల ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# ఇంటి ఆవరణలో విద్యుత్ ట్రాన్స్ పామ్

ప్రమాదాల ఆస్కారం



**రాయికల్, నేటిధాత్రి:** మండలం చింతలూరు గ్రామానికి చెందిన పోలా రాజాం ఇంటిని అనుకోని SS -I 100 కేవీ డి టి ఆర్ ని ఉంది దాంతో నిత్యం భయాందోళనతో ఉంటున్నట్లు సమీప ప్రాంత ప్రజలు మరియు బాధిత కుటుంబ సభ్యులు చెప్తున్నారు వర్షాకాలం కావడంతో ఉరుములు మెరుపులతో వస్తాయనే భయంతో బిక్కుమంటు ప్రాణాలు అరచేతులో పట్టుకుని బ్రతుకుతు ఉన్నామని చిన్న పిల్లలు ఆదుకునేందుకు ట్రాన్స్ పామ్ వెళ్లడంతో నిత్యం వారిని నిలువరించేలేక ప్రమాదంలో బ్రతుకున్నామని ఆవేదన వ్యక్తం చేసారు పలు మార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ట్రాన్స్ పామ్ తియ్యనివ్వకుండ ఉద్యేశ్యపూర్వకంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇండ్లను అనుకుని ఉన్న ట్రాన్స్ పామ్ కు కనీస రక్షణ కంచె కూడ లేకపోవడంతో ప్రమాదాలకు జరిగే ఆస్కారం ఉంది గ్రామంలో మూగజీవాలు బర్రెలు ఆవులు మేకలు ఇట్టి సమస్యను ఒడ్డెలింగాపూర్ విద్యుత్ ఎఇ చరవాణి ద్వార దృష్టికి తీసుకపోగా ఈ సమస్యపై అవగాహన ఉంది అని వాస్తవానికి ప్రమాదం జరుగుటకు ఆస్కారం ఉన్నప్పటికిని వేరే చోటకు ట్రాన్స్ పామ్ తరలించుటకు గ్రామస్తుల సహకారం లేదని ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు

# ఘనంగా జాతీయ పతాక దినోత్సవం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



**రాయికల్, నేటిధాత్రి:** రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ ఇందిరానగర్ కాలనీలో విద్యార్థిని విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించినాము విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ జెండా గురించి విశిష్టత గురించి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ గారు వివరించారు ఒక దేశం యొక్క స్వేచ్ఛకు సార్వభౌమాధికారానికి మరియు ఐక్యతకు ప్రతీక ఆ దేశ జెండా జెండా కేవలం మూడు రంగుల కలయిక మాత్రం కాదు అది మన దేశ సంస్కృతి పోరాట స్ఫూర్తి కి నిదర్శనం ఇట్టి కార్యక్రమంలో విజేతలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేయడం జరిగినది సెక్రెటరీ కనపర్తి శ్రీనివాస్ ట్రెజరర్ సుధవేని మురళి గౌడ్ లయన్స్ క్లబ్ సభ్యులు బత్తినిభూమయ్య మ్యకల రమేష్ కాటిపల్లి రాంరెడ్డి ఆదిరెడ్డి దాసరి గంగాధర్ గంప ఆనందం సంకోజి అశోక్ బొమ్మ కంటి నవీన్ కురుమ సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులు దొంతి సతీష్ రాజేశం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ధర్మగ్రంథాలతో భూపతిపూర్ శ్రీ లక్ష్మినారసింహ స్వామి వారి రెండవ గిరిప్రదక్షిణ...




**▶▶ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ నిర్వహణ అర్చకులు కాకుస్తం వెంకటరమణాచార్యులు, కాకుస్తం వెంకటకృష్ణమాచార్యులు....**

**▶▶గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు భక్తబృందం...**

**రాయికల్, నేటిధాత్రి:** మండలం భూపతిపూర్ గ్రామంలో గల గుట్టపై స్వయంభూ గా వెలసి భక్తుల కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చుతున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి అవతార తిరునక్షత్రం సందర్భంగా బుధవారం భక్తులు గోవింద నామాలతో, జై శ్రీరామ్ నినాదాలతో గిరిప్రదక్షిణ చేసారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులైన గ్రామ వాస్తవ్యులు గోనె రాములు యాదవ్, భక్తులు కలిసి ధర్మగ్రంథాలను తలపై ఎత్తుకుని శ్రీ లక్ష్మీనారసింహ స్వామి వారి గుట్ట చుట్టు రెండవ గిరిప్రదక్షిణ చేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటరమణాచార్యులు, కాకుస్తం వెంకటకృష్ణమాచార్యులు మాట్లాడుతూ భక్తుల అభీష్టం మేరకు ప్రతి నెలకు ఒక సారి వచ్చే స్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ చేపట్టాలని నిర్ణయించామని, భగవత్ కార్యాన్ని భగవంతుడే చేయించుకుంటున్నాడని అన్నారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రారంభైన నుండి ప్రతీసారి పాల్గొనడం ద్వారా స్వగ్రామమైన భూపతిపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ కూడా చేపట్టాలనే సంకల్పం రావడంతో దేవుడి అనుగ్రహం తో తేది:25/06/2026 న పరాభవనామ సంవత్సరం జ్యేష్ఠ శుక్లపక్షం స్వాతి నక్షత్రం రోజు భక్తులతో కలిసి మొదటి గిరిప్రదక్షిణ చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతతో సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. వచ్చే ఆగష్టు-19 బుధవారం స్వాతి నక్షత్రం సందర్భంగా మూడవ గిరిప్రదక్షిణ కలదని కావున భక్తులు తరలివచ్చి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి అనుగ్రహం పొందాలని అర్చకులు కోరారు.

# బిఎల్ వో ల పాత్ర అభినందనీయం



**రాయికల్, నేటిధాత్రి:** మండలం కొత్తపేట గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 12,14 బిఎల్ వో లు మాద సుజాత, అల్లే అనురాధ ఎన్నికల సంఘం చేపట్టిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తిచేసిన సందర్భంగా వారిని బుధవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య, గ్రామ సర్పంచ్ మీనుగు గంగు-అంజయ్య లు శాలువాలతో ఘనంగా సన్మానించి రూ. 2000 ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం, సమయపాలన, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఇంటింటికి వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలు సేకరించి, అవసరమైన పత్రాలు పరిశీలించి ఓటర్ జాబితా సవరణలో 100 శాతం పూర్తి చేయడం అభినందనీయమన్నారు. మిగతా బిఎల్వోలు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తునికి రంజిత్, పంచాయతీ కార్యదర్శి రాజేష్,జిపివో దశ కుమార్,కారోబార్ రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హకీంపేట క్రీడా పాఠశాలలో ఉచిత సీటు సంపాదించిన విజ్ డమ్ విద్యార్థి




**రాయికల్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ లో విస్డం స్కూల్ రాయికల్ చెందిన 3వ తరగతి విద్యార్థి సమ్మెట విరాట్ S/O మల్లయ్య ( సూర్యం) పోరుమల్ల వాస్తవ్యుడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో 4 వ తరగతి లో ప్రవేశం పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్లో సీటు సంపాదించిన విద్యార్థులకు నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య భోజనం వసతితో పాటు ఉచిత శిక్షణ కూడా ఉంటాయన్నారు. ప్రతి సంవత్సరం మా విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర స్థాయి లో రాణిస్తూ పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకువస్తున్నారని, పోటీ ల్లో పాల్గొనాలంటే పాఠశాల తో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అవసరం అని,ఇక ముందు కూడా క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు పాఠశాల నుండి ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహం ఉంటాయని అన్నారు. ఉచిత సీటు సంపాదించిన విద్యార్థి విరాట్ ను పాఠశాల కరస్పాండెంట్ ఏ.ఎం రాజురెడ్డి డైరెక్టర్ నివేదిత రెడ్డి లు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి లు రవీష్ రెడ్డి, సునీత విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సాదాబైనామా,భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

**●జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు....**



**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా, భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం చెన్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో పాటు రెవెన్యూ సంబంధిత పనుల పురోగతిని సమీక్షించారు.

**●డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి...** ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**●పెండింగ్ దరఖాస్తులకు ప్రాధాన్యం...** సాదాబైనామా,భూభారతి,రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.

**●కిష్టంపేట లో భూ రీ-సర్వే పరిశీలన....** చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను గ్రామ సర్పంచ్,సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.రీ-సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని పేర్కొంటూ,నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని,అదే సమన్వయంతో పనులను పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ మండల తహసీల్దార్ మల్లిఖార్జున్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చింతలూరు లో భూభారతి అవగాహన సదస్సు ఎమ్మార్వో నాగర్జున .సర్పంచ్ వనిత.



**రాయికల్, నేటిధాత్రి:** చింతలూరు గ్రామంలో సర్పంచ్ బానోతు వనిత అధ్యక్షతన జరిగిన భూభారతి భూ సర్వే అవగాహన సదస్సుకు ఎమ్మార్వో నాగార్జున ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు భూ సమస్యలపై అవగాహన కల్పించారు రీ సర్వేలో భాగంగా సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారుగ్రామ సర్పంచ్ బానోత్ వనిత మాట్లాడుతూ రైతులు భూ సమస్యలను తమ దృష్టికి తేవాలని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల సహాయంతో సర్వే నిర్వహించి పరిష్కరించబడతాయని ఇంత చక్కటి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లపు నరసయ్య ఆర్ ఐ పద్మయ్య జిపిఓ నర్సయ్య పంచాయతీ కార్యదర్శి రవీంద్ర రెడ్డి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టాలి

**డీఎంహెచ్ఓకు సామాజిక కార్యకర్త అన్నారం సాయికుమార్ వినతి...**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లు, నర్సింగ్ హోమ్‌లు తదితర వైద్య సంస్థలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని సామాజిక కార్యకర్త అన్నారం సాయికుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ వైద్య సంస్థల్లో చెల్లుబాటు అయ్యే అనుమతులు, రిజిస్ట్రేషన్లు, అర్హత కలిగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అనే అంశాలతో పాటు పరిశుభ్రత, రోగుల భద్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, అత్యవసర వైద్య సదుపాయాలు, అగ్నిమాపక భద్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు.అనుమతులు లేకుండా లేదా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, క్లినిక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాటి లైసెన్సులను రద్దు చేసి మూసివేయడంతో పాటు సంబంధిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓను విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారం సాయికుమార్ కోరారు.

# ఇంటింటికి నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలన

**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలి -- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్....**



**జగిత్యాల, నేటిధాత్రి:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.బుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో ఇంటింట నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్



అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయగా, ఫారాలను కూడా ఈ ఆగష్టు 3వ తేదీలోపు సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని ప్రజలను కోరారు.ప్రజలకు ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఫారాల సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కొంతమంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, వేరే ప్రాంతాలకు మారారని లేదా ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ఓల ద్వారా సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రతి అర్హ ఓటరు ఆగష్టు 3వ తేదీలోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేసి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ షాదాబ్ హకీం, బి.ఎల్.వో లు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా మొగుళ్లపల్లి మండల ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు - అధ్యక్షునిగా చదువు అన్నారెడ్డి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు, ఉద్యమకారులను ఒకే వేదికపైకి తెచ్చే ఉద్దేశంతో మొగుళ్లపల్లి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీని పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గారు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ గారి ఆదేశాల మేరకు ఈరోజు బుధవారం జరిగిన సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి గారు, భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ పైడిపల్లి రమేష్ గారు, జిల్లా నాయకులు పున్నం రవి గారు, రేగొండ మండల అధ్యక్షులు బుచ్చి రెడ్డి గారు హాజరయ్యారు. అందరి ఏకాభిప్రాయంతో ములకలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి గారిని మొగుళ్లపల్లి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా మండలంలోని ఉద్యమకారులందరినీ కలుపుకొని ఫోరంను బలోపేతం చేస్తామని తెలిపారు. మిగతా మండల కమిటీ సభ్యులను అందరి అభిప్రాయాల మేరకు త్వరలోనే ప్రకటిస్తామని, గ్రామస్థాయి నుండి ఉద్యమకారులను గుర్తించి కమిటీల నిర్మాణం చేపడతామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని పార్టీల ఉద్యమ నాయకులకు, సీనియర్ నాయకులకు ఫోరం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వేములపల్లి గ్రామ సర్పంచ్ ఆరెల్లి రమేష్ గౌడ్ మొగులపల్లి మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్ బంగ్లా పల్లి మాజీ సర్పంచ్ కుమారస్వామి అరికాంతపు అన్నారెడ్డి గుడిమల్ల రమేష్ మండలంలోని ఆయా గ్రామాల ఉద్యమకారులు పాల్గొన్నారు పలువురు ఉద్యమకారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జగిత్యాల మున్సిపాలిటీలో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్....**

**జగిత్యాల, నేటిధాత్రి:** బుధవారం రోజున స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ జగిత్యాల మున్సిపాలిటీని సందర్శించి తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన పనులపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు తాగునీరు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా అయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే







గుర్తించి పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెత్తను ప్రతిరోజూ సకాలంలో సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని, డ్రైనేజీలను తరచుగా శుభ్రపరిచి వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

దోమల నివారణకు యాంటీ లార్వా చర్యలు, ఫాగింగ్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రజారోగ్య పరిరక్షణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు,

నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, మున్సిపల్ ఇంజినీర్లు, శానిటరీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చర్యలకు నిరసనగా బీజేపీ జిల్లా శాఖ ఆందోళన





**సిరిసిల్ల, నేటిధాత్రి:** ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చర్యలకు నిరసనగా బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రాహుల్ గాంధీ ఫ్లెక్సీని దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలను రోడ్డుపై రాజకీయాలుగా మార్చడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యమాలు చేస్తోందని విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. అలాగే కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ, చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల, మోర్చా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంకేతికత ఆధారిత బోధనతో అభ్యాస ఫలితాలు మెరుగుపర్చాలి

- వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు...
- స్పెల్--2 శిక్షణ సందర్శన..సమీక్ష నిర్వహించిన డీఈఓ....

**వరంగల్, నేటిధాత్రి:** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెల్--2 ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు బుధవారం వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేట, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాద్ శిక్షణ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో మాట్లాడి, బోధనా విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం--2020 లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థిలో మౌలిక అక్షరాస్యత, గణిత నైపుణ్యాలు పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని గుర్తించి, అవసరాలకు అనుగుణంగా బోధన అందించాలని సూచించారు. కృత్రిమ మేధస్సు ఆధారిత ఏఎక్స్ఎల్ వ్యవస్థ ద్వారా విద్యార్థుల అభ్యాస పురోగతిని నిరంతరం అంచనా వేస్తూ, వారి నేర్చుకునే సామర్థ్యాన్ని మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని చెప్పారు. ఉపాధ్యాయులు కృత్రిమ మేధస్సు ఆధారిత





బోధన విధానాలను అలవర్చుకోవడంతో పాటు, ఖాన్ అకాడమీ డిజిటల్ వనరులను గణితం, సైన్స్ బోధనలో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. అలాగే అభ్యాస మెరుగుదల కార్యక్రమం, డిజిటల్ అభ్యాస పుస్తకంలో పొందుపరిచిన బోధన పద్ధతులను అధ్యయనం చేసి తరగతి గదిలో అమలు చేయాలని కోరారు. సాంకేతికత వినియోగంతో విద్యార్థుల అభ్యాస ఫలితాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు వ్యవస్థ ద్వారా ప్రతిరోజూ సకాలంలో హాజరు నమోదు చేయడం తప్పనిసరి అని, ఈ విషయంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజ మాట్లాడుతూ, మౌలిక అక్షరాస్యత, గణిత నైపుణ్యాల సాధనలో ప్రతి ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషించాలని అన్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత అభ్యాసం, ఖాన్ అకాడమీ, అభ్యాస మెరుగుదల కార్యక్రమం, డిజిటల్ అభ్యాస పుస్తకంలోని విధానాలను సమన్వయంతో అమలు చేస్తే విద్యార్థుల అభ్యాస సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి వెంకటయ్య, ఉల్లాస్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్లు, వనరుల వ్యక్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలం, పర్లపల్లి భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వం నిషేధించిన గుడుంబా అక్రమ వ్యాపారంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మొగుళ్లపల్లి ఎస్ఐ శ్రీ ముప్పు సురేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో రెండు రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పర్లపల్లి గ్రామంలో గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు చేశారు. ఈ తనిఖీల్లో మూడు వేర్వేరు ఇళ్లలో అక్రమంగా నిల్వ ఉంచిన గుడుంబాను గుర్తించారు. 11 లీటర్ల గుడుంబా పట్టివేత పోలీసులు స్వాధీనం చేసుకున్న గుడుంబా మొత్తం 11 లీటర్లు. దీని అంచనా విలువ సుమారు రూ. 4,400లుగా ఉంది. స్వాధీనం చేసుకున్న గుడుంబాలో రసాయన పరీక్షల కోసం నమూనాలను సేకరించారు. మిగిలిన మద్యాన్ని మధ్యవర్తుల సమక్షంలో పంచనామా చేసి ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిపై ఎక్సైజ్ చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన నిందితుల కంథాల ప్రమీల, పర్లపల్లి గ్రామం – 4 లీటర్ల గుడుంబా స్వాధీనం దేవులపల్లి సరోజన, పర్లపల్లి గ్రామం – 3 లీటర్ల గుడుంబా స్వాధీనం జోరుక లలిత, పర్లపల్లి గ్రామం – 4 లీటర్ల గుడుంబా స్వాధీనశీ ఈ సందర్భంగా ఎస్ఐ ముప్పు సురేష్ మాట్లాడుతూ, "గుడుంబా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిని ఎంతటి వారినైనా వదిలిపెట్టం. ఇలాంటి అక్రమాలపై 24/7 నిఘా ఉంటుంది" అని తెలిపారు. గుడుంబా వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబాల్లో గొడవలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గుడుంబా దందా గురించి ఏమైనా సమాచారం ఉంటే వెంటనే మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. "ప్రజలంతా గుడుంబాకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలి" అని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# కూలీలకు వి బి జి రాంజీ పథకం కల్పించండి పనుల్లో వేగం పెంచండి.



- అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశం

**సూర్యాపేట, నేటిధాత్రి:** జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కూలీలందరికీ ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఎంపీడీవోలను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో పాటు వివిధ అభివృద్ధి పనులపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరువు పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంత కూలీలు వలస వెళ్లకుండా పనులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

**నీటి సంరక్షణే లక్ష్యంగా 'వి బి జి రాంజీ...** విబిజి రాంజీ పథకం కింద భూగర్భ జలాల పెంపునకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మ్యాజిక్ సోక్ పిట్స్, పర్క్యులేషన్ ట్యాంకులు, ఫార్మ్ పాండ్స్, ఓపెన్ వెల్స్, మ్యాజిక్ డ్రైన్స్ వంటి వాటర్ రీఛార్జ్ నిర్మాణాలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

**జిల్లాలో నాలుగు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ల పనులు త్వరితగతిన పూర్తి చేసి కమ్యూనిటీకి అందుబాటులో ఉంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు....** జిల్లాలోని నూతన గ్రామ పంచాయతీల్లో మంజూరైన సెగ్రిగేషన్ షెడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్ఈని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఇందిరమ్మ, నాన్ ఇందిరమ్మ ఇళ్లకు మరుగుదొడ్లు మంజూరు చేసి, ఫొటోలు అప్‌లోడ్ చేసి వెంటనే నిధులు విడుదల చేయాలని ఎంపీడీవోలకు స్పష్టం చేశారు. అలాగే రూ. 1.25 లక్షల అంచనాలతో వీఓ/ఎస్ హెచ్ జీ బిల్డింగుల వద్ద సి ఎస్ సి పనులు పూర్తి చేయాలన్నారు.

**పాడి, పంటలపై ప్రత్యేక దృష్టి....** రైతులు సంప్రదాయ పంటలకు భిన్నంగా కూరగాయల సాగుతో లాభాలు గడించేలా ప్రోత్సహించాలని హార్టికల్చర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పందిళ్ల సాగు ద్వారా సొర, బీర, దోస, బెండ వంటి పంటలు వేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సెర్ప్ విభాగం ద్వారా ప్రతి గ్రామ సంఘానికి ఒక ఫిష్ పాండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాల ఉత్పత్తిదారుల కోసం నూతనకల్, గరిడేపల్లి మండలాల్లో విజయ డెయిరీ సహకారంతో మిల్క్ చిల్లింగ్ సెంటర్లు, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జూలై రిపోర్టులు సిద్ధం చేయండి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా జీపీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఎంపీఓలను ఆదేశించారు. జూలై నెలకు సంబంధించిన పూర్తి నివేదికలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సీఈఓ శిరీష, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, ఇంజనీరింగ్ అధికారులు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్క బతికించాలి: పిడిసిల్ల సర్పంచ్ నైనకంటి మమత

**మొగులపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామంలోలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పిడిసిల్ల గ్రామంలో బుధవారం రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నైనకంటి మమత ప్రారంభించి స్వయంగా మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నాటిన ప్రతి మొక్క బతికించాలి. అప్పుడే హరితహారం లక్ష్యం నెరవేరుతుంది. పచ్చదనం పెరిగితేనే మన గ్రామం ఆరోగ్యంగా ఉంటుంది" అని అన్నారు. ఉపసర్పంచ్ మాదం చైతన్య మాట్లాడుతూ రాబోయే తరాలకు మంచి వాతావరణాన్ని అందించడమే మన బాధ్యత అని, అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కొంద్ర శోభ, కట్కూరి ఐలయ్య, వంగ విజయ, పంచాయతీ కార్యదర్శి మాలతి, ఫీల్డ్ అసిస్టెంట్ సరిగమ్ముల శోభ, గ్రామప్రజలు మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాటిన మొక్కలకు నీరు అందించేందుకు, కంచె వేసి సంరక్షించేందుకు ఉపాధి హామీ సిబ్బందికి బాధ్యతలు అప్పగించినట్లు పంచాయతీ కార్యదర్శి మాలతి తెలిపారు. కార్యక్రమం అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్ లు గ్రామంలోని ప్రతి ఇంటి ముందు కూడా మొక్కలు నాటాలని ప్రజలకు సూచించారు.





# సీసీ కెమెరాలతో నేరాలకు చెక్.. ట్రాఫిక్ నిబంధనలతో ప్రాణాలకు రక్షణ

- రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూతప్పనిసరిగా పాటించాలి...
- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు....

**జైపూర్, నేటిధాత్రి:** నేరాల నియంత్రణతో పాటు ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జైపూర్ ఏసీపీ కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు,రోడ్డు భద్రతపై సర్పంచులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.



**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలదే కీలక పాత్ర....** ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు అత్యంత ప్రభావవంతమైన సాధనంగా మారాయని ఏసీపీ తెలిపారు. దొంగతనాలు,చోరీలు,రోడ్డు ప్రమాదాలు, ఇతర నేరాల దర్యాప్తులో సీసీ కెమెరాల ఫుటేజ్ కీలక ఆధారంగా ఉపయోగపడుతోందన్నారు. వ్యాపార సముదాయాలు, దుకాణాలు,ఇళ్ల పరిసరాలు,ప్రధాన కూడళ్లు,ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు శాఖ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు,వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.

**ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు చెక్....** రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఏసీపీ వెంకటేశ్వర్ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,అతివేగంగా ప్రయాణించడం మానుకోవాలని,ట్రాఫిక్ సిగ్నళ్లు,రహదారి నియమాలను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు.

**ప్రజల సహకారంతోనే నేరరహిత జైపూర్....** ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత,ప్రమాదరహిత జైపూర్‌ను నిర్మించవచ్చని ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్,ఎస్సైభూమేష్,ఎంపీఓ శ్రీపతి బాబురావు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,పోలీసు సిబ్బంది,సర్పంచులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు



**మందమర్రి, నీటిధాత్రి:** పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఉన్న దుర్గామాత ఆలయంలో వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారాహి దేవికి ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమార్చన, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దామోదర శాస్త్రి మాట్లాడుతూ, వారాహి దేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల మహిళలు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతారని, అమ్మవారి అనుగ్రహంతో కుటుంబ సభ్యులంతా సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో జీవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాగమణి--శ్రీనివాస్ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

# జెఎన్‌టియుహెచ్ జగిత్యాల ఇంజినీరింగ్ కళాశాల, 'స్మార్ట్‌బ్రిడ్జ్' సంస్థల మధ్య అవగాహన ఒప్పందం ( ఎం ఓ యు)

**జగిత్యాల, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి లోని జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జగిత్యాల (అటానమస్), ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ 'స్మార్ట్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్' మధ్య బుధవారం ఉచిత అవగాహన ఒప్పందం ( ఎం ఓ యు) కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా 150 గంటల వర్చువల్, ఆఫ్‌లైన్ ఇంటర్న్‌షిప్‌ల సౌకర్యం కల్పించనున్నారు.
దీని ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ), మెషిన్ లెర్నింగ్, గూగుల్ క్లౌడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాజెక్ట్ ఆధారిత శిక్షణ (ఎక్స్పీరియన్షియల్ లెర్నింగ్ ) అందుతుంది.
అంతేకాకుండా హ్యాకథాన్‌లు,



వర్క్‌షాప్‌లు, అధ్యాపకులకు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు (ఎఫ్ డి ఎఫ్) కూడా నిర్వహించనున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు గూగుల్, సర్వీస్‌నౌ, మోంగోడిబి వంటి ప్రముఖ ఐటీ సంస్థల భాగస్వామ్యంతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యక్ష శిక్షణ పొందే అవకాశం లభిస్తుందని కళాశాల యాజమాన్యం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ గారు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ( టిపిఓ ) డా. బి. సతీష్ కుమార్ లతో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ దారుణం - కేంద్రమంత్రి రాజీనామా చేయాలి:

**మొగుళ్ళపల్లి, నేటిదాత్రి:** శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి యార తీవ్రంగా ఖండించారు. నిన్న వెందర మండోర్ రోడ్డులో తమ డిమాండ్ల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగానికి దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. ప్రశ్నించే గొంతును అణిచివేసే ధోరణి సరికాదని మండిపడ్డారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో లాఠీచార్జ్‌కు ఆదేశాలిచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా అణచివేతకు పాల్పడటం సరికాదని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని గుర్తు చేశారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్రవేస్తున్న బీజాపీ





ప్రభుత్వ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



# నేటిధాత్రి 9
NETI DHATHRI

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

## "నేటిధాత్రి" పత్రికను ఆదరించిన విధంగానే "నేటిధాత్రి 9" " యూట్యూబ్ ఛానల్ " కూడా ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం

### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%శా% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%శా% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సింగ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సింగ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సింగ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# సత్తువ పిండి



మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్టీగా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రం కుట్ర




●రాహుల్ గాంధీని చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోంది..

●లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ చెలగాటం..

●నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి : నీలం మధు ముదిరాజ్



నేటిధాత్రి, పాటన్ చేరు :

దేశంలో ప్రజాస్వామ్యాన్ని పూడ్చిపెట్టి, ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర కుట్రలు చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ నీలం మధు ముదిరాజ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల తరఫున నిలబడి కేంద్రాన్ని నిలదీస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజాదరణను చూసి కేంద్ర ప్రభుత్వంభయపడుతోందని, అందులో భాగంగానే ఆయనతో పాటు ప్రతిపక్ష నేతలను అక్రమంగా అరెస్ట్ చేయిస్తోందని మండిపడ్డారు.రాహుల్ గాంధీ తో పాటు ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన 'చలో లోక్ భవన్' నిరసన కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు.నెక్లెస్ రోడ్‌లోని ఇందిరమ్మ విగ్రహం వద్దకు వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు యువతతో కలిసి ఆయన రాజ్ భవన్ వైపు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.

ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ ప్రభుత్వం దారుణంగాచెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా నీట్ పేపర్ లీకేజీ కుంభకోణంతో విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. ఈ దారుణమైన వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కక్షసాధింపు చర్యలతో ప్రతిపక్ష నాయకులను జైలుకు పంపినంత మాత్రాన కాంగ్రెస్ పోరాటాలను ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దేశ ప్రజలు,యువత తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వీర్లపల్లి శంకర్, అంబర్ పేట్ ఇంచార్జ్ డాక్టర్ సి రోహిన్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్ యుఐ శ్రేణులు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు భారీగా పాల్గొన్నారు..

# మద్యపాన రహిత గ్రామమే మా లక్ష్యం



●పంచాయతీకి వినతిపత్రం అందజేసిన యువత

● గ్రామంలో మద్య నియంత్రణకు ప్రజా ఉద్యమం

ఐనవోలు, నేటిధాత్రి:

గ్రామాన్ని మద్యపాన రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా ఐనవోలు మండలంలోని కక్కిరాలపల్లి గ్రామ ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘం యువత ఆధ్వర్యంలో బుధవారం గ్రామ పంచాయతీకి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో మద్యపానం వల్ల తలెత్తుతున్న సామాజిక, కుటుంబ సమస్యలను అరికట్టడంతో పాటు పరిమితి లేని మద్యపాన వినియోగాన్ని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను కోరారు. ఈ సందర్భంగా యువత గ్రామ ప్రజాప్రతినిధులతో మద్యపాన దుష్పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించింది. మద్యపానం కారణంగా కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, యువత భవిష్యత్తు దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం మద్యాన్ని దూరంగా ఉంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తూ వినతి పత్రం అందజేశారు. గామాభివృద్ధికి ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి, మద్యపాన రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని యువత పిలుపునిచ్చింది.

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం: డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల



హనుమకొండలో మానవహారం.. మోదీ దిష్టిబొమ్మ దహనం

●నీట్ లీక్‌కు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత

●విద్యార్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ డిమాండ్

●బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకుల విజ్ఞప్తి



కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో మార్మోగిన చౌరస్తా

హనుమకొండ, నేటిధాత్రి:

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆరోపిస్తూ హనుమకొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మానవహారం చేపట్టడంతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

డీసీసీ అధ్యక్షుడు ఎంగాల వెంకటరామారెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలోని చౌరస్తాలో ఈ కార్యక్రమం జరిగింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలు, పేపర్ లీకేజీలు విద్యార్థుల శ్రమను వృథా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. దేశ యువత ఆశయాలను దెబ్బతీసే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

# పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు


న్యూఢిల్లీ, నేటిధాత్రి:

గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులను గుర్తించలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఘటనపై ఆందోళన చేస్తున్న యువతకు మద్దతుగా బుధవారం నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించిన రాహుల్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతిమయంగా ఉందని విమర్శించారు. ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల డిమాండ్ కూడా ఇదేనని పేర్కొన్నారు.

గత పదేళ్లలో సుమారు 152 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని, అంటే సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగినట్లేనని తెలిపారు. దీనివల్ల కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నప్పటికీ ఒక్క కేసులో కూడా నిందితులకు శిక్ష పడలేదని విమర్శించారు.

ఒకప్పుడు దేశానికి సంపదగా ఉన్న విద్యారంగం ఎన్డీఏ పాలనలో ధ్వంసమైందని ఆరోపించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య భారంగా మారిందన్నారు. నీట్ కోచింగ్‌పై విద్యార్థులు ఏడాదికి సుమారు రూ. 1.32 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఇది కేంద్ర విద్యా బడ్జెట్ రూ. 1.42 లక్షల కోట్లకు దాదాపు సమానమని వ్యాఖ్యానించారు.



సోమవారం జరిగిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలని కోరారు. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోందని, కానీ ప్రభుత్వం శాంతియుత నిరసనలను అణచివేస్తోందని విమర్శించారు.

గత దశాబ్దంలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల పత్రాలు లీక్ కావడంతో 7.50 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఈ కేసుల్లో ఇప్పటివరకు ఒక్క నేరస్థుడికీ శిక్ష పడలేదని విమర్శించారు.

దేశ యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయని, విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం నాశనం చేస్తోందని అన్నారు. చైనా వస్తువుల దిగుమతులు పెరుగుతున్నాయని, పరిశ్రమలు మూతపడుతున్నాయని, బ్యాంకులను పెద్ద వ్యాపారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావంతో కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు.

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారని, పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని యువత కోరుతోందన్నారు. ప్రభుత్వం జవాబుదారీతనం ప్రదర్శించాలని, నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల డిమాండ్లకు కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇస్తోందని తెలిపారు. విద్యార్థుల ఉద్యమాన్ని రాజకీయాల కోసం ఉపయోగించుకోవడం లేదని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల గళం వినిపించడం తన బాధ్యత అని అన్నారు. పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంతో వీధుల్లోకి వచ్చామని చెప్పారు. తనపై జరిగిన దాడి కంటే విద్యార్థుల భవిష్యత్తుపైనే తనకు ఎక్కువ బాధ ఉందని పేర్కొన్నారు. పరీక్షల విధానంలో సమూల మార్పులు రావాలని, ప్రజల కోసం ఎన్ని దెబ్బలైనా భరించడానికి సిద్ధంగా ఉన్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి రండి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ప్రధానిని ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరవుతానని ప్రధాని మోదీ అంగీకరించినట్లు సమాచారం. సుమారు 30 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులతో పాటు పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిసింది. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రధానిని కలిశారు.

ఈ సందర్భంగా టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడిని భోగాపురం విమానాశ్రయం పరిధి ఎంపీగా చంద్రబాబు పరిచయం చేయగా, "అప్పలనాయుడు నాకు తెలుసు. ఆయన ప్రతిరోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారు" అంటూ ప్రధాని అభినందించారు.



ప్రధానితో భేటీ అనంతరం చంద్రబాబు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు. దాదాపు 50 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు, పొగాకు రైతులు, ఆక్వా రైతుల సమస్యలపై చర్చించినట్లు సమాచారం.

అనంతరం కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కూడా కలిశారు. అలాగే కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమై గోదావరి--కావేరీ నదుల అనుసంధానంపై చర్చించారు.

గోదావరి-కావేరీ అనుసంధాన అంశంపై భాగస్వామ్య రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు. శ్రీశైలం మార్గం కంటే బనకచర్ల మార్గం అనుకూలమని కేంద్ర జల్‌శక్తి శాఖ సూచించినట్లు సమాచారం.

సముద్రంలోకి వృథాగా వెళ్లే నీటిని వినియోగంలోకి తీసుకురావడం దేశ ప్రయోజనాలకు మంచిదని చంద్రబాబు పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల అంగీకారంతో కేంద్ర ప్రతిపాదన అమలుకు తనకు అభ్యంతరం లేదని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరగా, కేంద్ర జల్‌శక్తి శాఖ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# మూడోరోజూ పార్లమెంట్‌లో గందరగోళం

న్యూఢిల్లీ, నేటిధాత్రి: :

వరుసగా మూడో రోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలపై చర్చకు పట్టుబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. బుధవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోళం నెలకొంది. దీంతో రెండు సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.

తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ చేపట్టాలని లోక్‌సభలో విపక్షాలు డిమాండ్ చేశాయి. సభను ఆర్డర్‌లోకి తెచ్చేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. కానీ ఫలితం కనిపించలేదు. ప్రశ్నోత్తరాల సమయం జరిగేలా విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యపైనైనా చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం లిలిసిద్ధంగాలిలి ఉందని అన్నారు. కానీ విపక్ష సభ్యులు వినిపించుకోకుండా నినాదాలు చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

రాజ్యసభలో కూడా విపక్షాలు బీజేపీపై లాఠీచార్జ్ అంశాన్ని చర్చించాలని పట్టుబట్టాయి. కానీ చైర్మన్ సీ.పీ. రాధాకృష్ణన్ వ్యతిరేకించారు. గందరగోళం నేపథ్యంలో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

మరోవైపు విపక్ష ఎంపీలు బుధవారం నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అంశంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగానే నల్ల దుస్తులు ధరించినట్లు కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా పేర్కొన్నారు.

# సోనమ్ జీ దీక్ష విరమించండి

## ఎక్స్ వేదికగా అభిజీత్ దీప్కే విజ్ఞప్తి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని కాక్రోచ్ జనతా పార్టీ అధినేత అభిజీత్ దీప్కే విజ్ఞప్తి చేశారు. దేశానికి వాంగ్‌చుక్ అవసరమని ఆయన పేర్కొన్నారు.బుధవారం తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్టులో, "సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని కోరుతున్నాం. దేశానికి ఆయన అవసరం ఉంది. ఆయన ప్రాణం ఎంతో విలువైనది. దానిని మరింత ప్రమాదంలో పడేయకూడదు. డిమాండ్లు నెరవేరే వరకు జంతర్‌మంతర్ వద్ద శాంతియుత నిరసనలు కొనసాగుతాయి" అని పేర్కొన్నారు.

సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు కొద్దిరోజుల క్రితం ఢిల్లీ పోలీసులు జంతర్‌మంతర్ నుంచి ఆయనను బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. మొదట సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లి, అనంతరం హైకోర్టు ఆదేశాల ప్రకారం గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రికి మార్చారు. ప్రస్తుతం ఆయన అక్కడి ఐసీయూలో చికిత్స పొందుతూ, వైద్యులు అందిస్తున్న బలవంతపు ఆహారాన్ని నిరాకరిస్తూ దీక్షను కొనసాగిస్తున్నారు.

# ప్రధాని ఇంటిముందు ధర్నాకు కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముందు మంగళవారం కాంగ్రెస్ నేతలు చేపట్టిన మెరుపు ధర్నా పక్కా ప్రణాళికతో జరిగినట్లు తెలుస్తోంది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో పాటు బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్ అంశాన్ని నిరసిస్తూ ఈ ధర్నా చేపట్టారు. అయితే కట్టుదిట్టమైన భద్రత ఉన్న లోక్ కళ్యాణ్ మార్గ్‌కు కాంగ్రెస్ నేతలు అంతా ఎలా వెళ్లారనే దానిపై ఢిల్లీ పోలీసులు ఇప్పుడు ఆరా తీస్తున్నారు.వాస్తవానికి మంగళవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఆ వేడుకల్లో పాల్గొనేందుకు కాంగ్రెస్ నేతలు ఖర్గే నివాసానికి వెళ్లారు. సెంట్రల్ ఢిల్లీలోని రాజాజీ మార్గ్‌లో ఉన్న ఖర్గే నివాసానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కే.సీ. వేణుగోపాల్‌తో పాటు పలువురు ఎంపీలు చేరుకుని ఖర్గేకు 84వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అయితే అనంతరం కాంగ్రెస్ నేతలు అకస్మాత్తుగా మరో ప్రణాళిక అమలు చేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రధాని నివాసం వైపు ర్యాలీగా బయలుదేరారు. ఖర్గే ఇంటికి కొన్ని మీటర్ల దూరంలోనే ప్రధాని మోదీ నివాసం ఉండటంతో అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాస ద్వారం వద్దకు చేరుకుని అక్కడే మెరుపు ధర్నాకు దిగారు.సుమారు మూడు గంటల పాటు బైఠాయించారు.ఈ ఘటనతో ఢిల్లీ పోలీసులు షాక్‌కు గురయ్యారు. భద్రతా ఉల్లంఘన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కట్టుదిట్టమైన భద్రత ఉన్న ప్రాంతంలోకి ఒకేసారి ఇంతమంది ఎలా వచ్చారనే దానిపై ఆరా తీస్తున్నారు. ఖర్గే పుట్టినరోజు కావడంతో ఆ ప్రాంతంలో ఉదయం నుంచే భారీ సంఖ్యలో ప్రజలు ఉన్నారని, రాజాజీ మార్గ్‌లో అనేక వాహనాలు కూడా పార్క్ చేసి ఉన్నట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద కాంగ్రెస్ ఎంపీలు ధర్నాకు దిగడం పట్ల ఢిల్లీ పోలీసులు కన్ఫ్యూజన్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారనేది తెలియకపోయినా, భద్రతా ఉల్లంఘన జరిగినట్లు పోలీసులు అంగీకరిస్తున్నారు. ఖర్గే నివాసానికి చేరుకున్న కాంగ్రెస్ నేతలు పార్లమెంట్ లిలిసమీపంలోలిలి ఉన్న విజయ్ చౌక్ వరకు మాత్రమే ర్యాలీ నిర్వహిస్తారని తాము భావించినట్లు కొందరు పోలీసులు తెలిపారు.

# మంగళగిరి కోసం బాబుతో గొడవ పడ్డా

●నిధులకు కొరత ఉన్నా.. అభివృద్ధిలో వెనకడుగు లేదు

●నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన లోకేశ్

గుంటూరు, నేటిధాత్రి:

మంగళగిరి నియోజకవర్గంలో రెండో రోజు పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. 'మన ఇల్లు -- మన లోకేశ్' పేరిట మంత్రి నారా లోకేశ్ ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారు. రెండు రోజుల్లో 3,000 మందికి పట్టాలను పంపిణీ చేయనున్నారు.

కొండవాలు ప్రాంతాలు, అటవీ భూములు, దేవాలయ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని దశాబ్దాలుగా నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలకు మంత్రి బొట్టు పెట్టి, పసుపు-కుంకుమలతో ఇళ్ల పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి నిధుల కొరత ఉన్నా మంగళగిరి అభివృద్ధి ఎక్కడా ఆగలేదన్నారు. మంగళగిరి అభివృద్ధి కోసం అవసరమైతే సీఎం చంద్రబాబుతో కూడా గొడవ పడుతున్నానని మంత్రి వెల్లడించారు.ప్రభుత్వ నిధులతో ఇబ్బందులు ఉంటే సీఎస్ఆర్ నిధులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా పారదర్శకంగా ఇళ్ల పట్టాల



పంపిణీ నిర్వహించామని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు బొట్టు పెట్టి ఇళ్ల పట్టాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశం మొత్తం నిడమర్రు పాఠశాల గురించి మాట్లాడుకోవడం గర్వకారణమన్నారు. ఇంటి పట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజీ, 100 పడకల ఆసుపత్రి, తాగునీటి సమస్య వంటి అంశాలకు రెండేళ్లలోనే పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

మంగళగిరి ప్రజలు గతంలో ఓడించిన కసితోనే మరింత కష్టపడి పనిచేశానని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 29 సంక్షేమ పథకాలను సొంత నిధులతో అమలు చేసి.. అధికారం ఇస్తే ఇంకా మెరుగ్గా పనిచేస్తాననే నమ్మకం కల్పించానని మంత్రి లోకేశ్ తెలిపారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999